కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ శనివారం 7 డిసెంబర్ 2024
సంపుటి: 14, సంచిక: 248, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## రాజ్యసభలో నోట్ల కలకలం

222 సీటు వద్ద రూ. 500 కట్టలు



2

## అంబేద్కర్‌కు కేసీఆర్ నివాళులు



2





# ఏపీకి పవన్ నాయకత్వం కావాలి

### ముసలి నాయకత్వాన్ని వదిలించుకోవాలని సూచన

### డిప్యూటీ సీఎంపై విజయ సాయిరెడ్డి పొగడ్తలు

### ఎక్స్ వేదికగా విజయసాయిరెడ్డి ట్వీట్

**అమరావతి డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** నిత్యం ట్విటర్‌లో చురుకుగా ఉండి ఆంధ్రప్రదేశ్ రాజకీయాలతో పాటు దేశ, ప్రపంచ రాజకీయాలపై ట్వీట్ చేస్తున్న వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి తాజాగా మరో ట్వీట్ చేసి ఆసక్తి రేపాడు. ఏపీలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనను పరోక్షంగా విమర్శిస్తున్న డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌పై పొగడ్తల వర్షం కురిపించాడు. ఆంధ్రప్రదేశ్‌ను 'యంగ్ స్టేట్' గా పోలుస్తూ రాష్ట్రాన్ని 75 ఏళ్ల వయస్సుగల చంద్రబాబు నాయకత్వం ఇక అనవరసరమంటూ వ్యాఖ్యానించారు. పవన్ కల్యాణ్‌కు జాతీయ స్థాయిలో ఉన్న పాపులారిటీ ,అతని వయసు దృష్ట్యా ఏపీకి నాయకత్వం వహించే సామర్థ్యం ఉందని తాను నమ్ముతున్నానని పేర్కొన్నారు.

## ఆయన కిషన్ రెడ్డి కాదు

# కిస్మత్ రెడ్డి

### బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో 50 వేల ఉద్యోగాలే ఇచ్చింది

- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 50 వేల ఉద్యోగాలు ఇచ్చింది
- తెలంగాణ కోసం కేటీఆర్ చేసిన త్యాగం ఏందో చెప్పాలని డిమాండ్
- రాష్ట్రంలో కాంగ్రెస్ మార్క్ పాలన కనిపిస్తుంది
- ప్రజా పాలనలో ప్రజలంతా భాగస్వాములు కావాలి
- మళ్లీ అధికారంలోకి వస్తామని కేటీఆర్ పగటి కలలు
- తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్



**హైదరాబాద్ డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** కేసీఆర్ కుటుంబం పదేళ్ల పాటు తెలంగాణను దోచుకుందని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో 50 వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చిందని విమర్శించారు. కానీ తాము అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 50 వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు.కేంద్రం నుండి రూపాయి నిధులైనా తేలేని కిషన్ రెడ్డి, కేంద్రమంత్రిగా తెలంగాణకు అన్యాయం చేశాడని ఆయన మండిపడ్డారు. ఆయన కిషన్ రెడ్డి కాదని కిస్మత్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. బిజెపి అధికారంలో ఉన్నా లేకున్నా ఆయన మాత్రం పదవులను అనుభవిస్తూ ఉంటాడని టీపీసీసీ అధ్యక్షుడు వ్యాఖ్యానించారు. ఇప్పుడు అన్ని రంగాల్లోనూ కాంగ్రెస్ మార్క్ పాలన కనిపిస్తోందన్నారు. ప్రజాపాలన పండుగలో ప్రజలంతా భాగస్వాములు కావాలన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ చేసిన దోపిడీ అంతా ఇంతా కాదన్నారు. మళ్లీ అధికారంలోకి వస్తామని కేటీఆర్ పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. లక్షల కోట్ల రూపాయలు కొల్లగొట్టిన మీకు ప్రజలు మళ్లీ అధికారం ఇస్తారా అని నిలదీశారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగిస్తామని కేటీఆర్ చెబుతున్నారని, ..మిగతా 2లో





### అంబేద్కర్ విగ్రహానికి...

## తాళం వేసిన ప్రభుత్వం

అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించకపోవడం దురదృష్టకరం

విద్యార్థుల్ని మేము ఎవరెస్ట్ ఎక్కిస్తుంటే, ప్రభుత్వం పాడె ఎక్కిస్తోంది

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

2

## రాష్ట్ర విపత్తు నిర్వహణ దళం ఆవిర్భావం

### రెండు వేల సిబ్బందితో ఎస్‌డీఆర్‌ఎఫ్ ఏర్పాటు

### ప్రజా పాలన విజయోత్సవాలలో సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ డిసెంబర్ 6(నిఘా న్యూస్):** ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా తెలంగాణ పోలీసుల ధ్కైర్య సాహసాలు కళ్లకు కట్టినట్లుగా ప్రదర్శించారు. ఇందుకు వేదికగా మారింది హైదరాబాద్ లోని హెచ్‌ఎండీఏ గ్రౌండ్. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవాలను నిర్వహిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ సందర్భంగా హెచ్‌ఎండీఏ గ్రౌండ్స్ లో హెూం శాఖ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా పలు స్టాల్స్ లను ఏర్పాటు చేయగా ..మిగతా 2లో

## ఈ నెల 9న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ



కేసీఆర్, కిషన్ రెడ్డి అపాయింట్‌మెంట్ ఇస్తే వెళ్లి ఆహ్వానిస్తాం

తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు విపక్ష నేతలను ఆహ్వానిస్తాం

మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

2



### నగర శివారు పంచాయతీల

## విలీనానికి లైన్ క్లియర్

పంచాయతీల విలీనాన్ని వ్యతిరేకిస్తూ మాజీ సర్పంచుల పిటిషన్

పిటిషన్‌ను కొట్టేసిన తెలంగాణ హైకోర్టు



2

### హరీశ్‌రావుతోపాటు

## కవిత నిర్బంధం

### వడ్డీ రేట్లను ప్రకటించిన

## ఆర్బిఐ గవర్నర్



2

### డీజిల్ వాహనాలు...

## ఔటర్ అవతలే నడవాలి

నగరంలో ఎలక్ట్రిక్ ఆటోలకు మాత్రమే అనుమతులు

వాహనాల క్రమబద్ధీకరణకు స్క్రాప్ పాలసీ

15 సంవత్సరాలు దాటిన వాహనాలకు కొత్త పాలసీ

వాయు కాలుష్యం వెదజల్లే వాహనాలపై దృష్టి

2



### ప్రజలపై భారం వేయకుండా...

## ఆర్థిక శాఖ బలోపేతం

రాష్ట్రంలో అద్భుతంగా కాంగ్రెస్ పాలన

ఓర్వలేకనే బీఆర్ఎస్ ఆరోపణలు

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



2

# డీప్ టెక్నాలజీతో ఉపాధి అవకాశాలు

### సీఎం చంద్రబాబు

**అమరావతి డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** ఏపీలో డీప్ టెక్నాలజీతో ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని సీఎం చంద్రబాబు అన్నారు. వంద శాతం గ్రీన్ ఎనర్జీకి వెళ్ళాలి అనేది మా ప్రభుత్వం లక్ష్యమని వెల్లడిరచారు. విశాఖపట్నంలో నిర్వహించిన డీప్‌టెక్ ఇన్నోవేషన్ కాంక్లేవ్‌కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మారుతున్న కాలానుగుణంగా ప్రతి ఒక్కరూ మారాలనే ఉద్దేశంతో ఏపీ ప్రభుత్వం సాంకేతికతను అందిపుచ్చుకుంటుందని పేర్కొన్నారు. టెక్నాలజీ జీవితంలో ఒక భాగంగా మారిందని అన్నారు. ఐటీ, నాలెడ్జ్ ఎకానమీలో యువత సమర్థులుగా మారుతున్నారని, విదేశాల్లోని మన దేశ ఐటీ నిపుణులు 30శాతం తెలుగువారే ఉండడం గర్వకారణమని వెల్లడిరచారు. ఎన్ని ఎక్కువ ఉద్యోగాలు ఇస్తే, అన్ని ఎక్కువ రాయితీలు మా ప్రభుత్వం ఇస్తుందని , పెట్టుబడులతో వస్తున్న వారికి అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నామని వివరించారు. నదుల అనుసంధానంతో నీటి కొరత అనేదే ఉండదు. ఆహార ఉత్పత్తులు, సరఫరాలో గ్లోబల్ హబ్ గా ఏపీ మారబోతోందని తెలిపారు. అరకు కాఫీకి అంతర్జాతీయంగా గుర్తింపు ఉందని అన్నారు.



# వడ్డీ రేట్లను ప్రకటించిన ఆర్బిఐ గవర్నర్



న్యూఢిల్లీ డిసెంబర్ 6 (నిఘా న్యూస్): దేశ ఆర్థిక వృద్ధి రేటు మందగించిన నేపథ్యంలో ద్రవ్య విధాన కమిటీ సమావేశంలో ఆర్‌బీఐ కీలక నిర్ణయం తీసుకుంది. ఆర్‌బీఐ నగదు నిల్వల నిష్పత్తిని 4.50 శాతం నుంచి 4 శాతానికి తగ్గించింది. ఈ నిర్ణయం బ్యాంకింగ్ వ్యవస్థలో లిక్విడిటీని పెంచడంలో సహాయపడుతుందని, తద్వారా బ్యాంకులు వృద్ధిని వేగవంతం చేయడానికి మరింత ఎక్కువ రుణాలను పంపిణీ చేయగలవని భావిస్తున్నారు. ఆర్‌బీఐ తీసుకున్న ఈ నిర్ణయం రూ.1.16 లక్షల కోట్ల నగదును పెంచడంలో దోహదపడుతుంది. సెంట్రల్ బ్యాంక్ తన పాలసీ రేటులో అంటే రెపో రేటులో ఎలాంటి మార్పు చేయలేదు. రెపో రేటు 6.50 శాతం వద్ద కొనసాగుతోందని, ఫిబ్రవరి 2023 నుండి రెపో రేటులో ఎటువంటి మార్పు లేదని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ ప్రకటించారు. వడ్డీ రేట్లలో ఎలాంటి మార్పు చేయకపోవడం వరుసగా ఇది 11వసారి. 2023 ఫిబ్రవరి నుంచి కేంద్ర బ్యాంకు ఈ రేటును ఇలాగే కొనసాగిస్తూ వస్తోంది. క్యాష్ రిజర్వ్ రేషియోలో 50 బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్లు ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ ప్రకటించారు. ERR-4.50 శాతం నుండి 4 శాతానికి తగ్గించారు. నగదు నిల్వల నిష్పత్తి తగ్గింపును రెండు దశల్లో అమలు చేయనున్నారు. దీంతో బ్యాంకింగ్ వ్యవస్థలోకి రూ.1.16 లక్షల కోట్ల అదనపు నగదు అందుబాటులోకి వస్తుంది. ఆర్‌బీఐ మానిటరీ పాలసీ కమిటీ మూడు రోజుల సమావేశం డిసెంబర్ 4న ప్రారంభం కాగా, ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను శుక్రవారం(డిసెంబర్ 6) ప్రకటించారు. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం, వృద్ధిని కొనసాగించడంతోపాటు ధరలను స్థిరంగా ఉంచడమే మా లక్ష్యం అని ఆర్‌బిఐ గవర్నర్ అన్నారు. అదే సమయంలో వృద్ధిని కొనసాగించడం ముఖ్యమని, ఇది ఆర్‌బిఐ చట్టంలో కూడా ఉందన్నారు. జిడిపి వృద్ధి రేటు క్షీణతపై ఆర్‌బిఐ గవర్నర్ మాట్లాడుతూ, ఆర్థిక వృద్ధి రేటు క్షీణతకు కారణం పారిశ్రామిక ఉత్పత్తి క్షీణత. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో పారిశ్రామిక వృద్ధిరేటు 7.2 శాతం కాగా, రెండో త్రైమాసికంలో 2.1 శాతానికి తగ్గింది. తయారీ రంగం వృద్ధి రేటు తగ్గిందని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో డిమాండ్ పెరిగిందని, అయితే పట్టణ ప్రాంతాల్లో డిమాండ్ తగ్గుతోందని ఆర్‌బీఐ గవర్నర్ తెలిపారు. ఆర్‌బీఐ వృద్ధి రేటు అంచనాను తగ్గించింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో, ఆర్‌బిఐ జిడిపి వృద్ధి రేటు 6.6 శాతంగా అంచనా వేసింది. ఇది అంతకుముందు 7.2 శాతం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో జీపీపీ వృద్ధి రేటు 6.6 శాతంగా, నాల్గవ త్రైమాసికంలో 6.8 శాతంగా ఆర్‌బీఐ అంచనా వేసింది.

# రాజ్యసభలో నోట్ల కలకలం

## 222 సీటు వద్ద రూ. 500 కట్టలు

న్యూఢిల్లీ డిసెంబర్ 6 (నిఘా న్యూస్): పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఎగువ సభ లో భారీగా నగదు పట్టుబడిరది. ఎంపీ అభిషేక్ సింఘ్వీ సీటు వద్ద నోట్ల కట్ట లభ్యమైనట్లు రాజ్యసభ చైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖర్ తాజాగా వెల్లడిరచారు. సాధారణ భద్రతా తనిఖీల్లో భాగంగా గురువారం సభ వాయిదా పడిన తర్వాత సెక్యూరిటీ సిబ్బంది తనిఖీలు నిర్వహించినట్లు చైర్మన్ తెలిపారు. ఈ తనిఖీల్లో రూ.500 నోట్లతో ఉన్న నగదు కట్టను గుర్తించినట్లు చెప్పారు. సీటు నంబర్ 222 నుంచి భద్రతా అధికారులు కరెన్సీ నోట్లను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఆ సీటు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం నుంచి ఎన్నికైన ఎంపీ అభిషేక్ మను సింఘ్వీనికి కేటాయించిందిగా గుర్తించినట్లు చైర్మన్ వెల్లడిరచారు. ఈ అంశంపై విచారణకు ఆదేశించినట్లు ధన్‌ఖర్ వెల్లడిరచారు. మరోవైపు తాజా ఘటనపై కాంగ్రెస్ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ అంశంలో సింఘ్వీ పేరును ప్రస్తావించడంపై మల్లికార్జున ఖర్గే అభ్యంతరం వ్యక్తం చేశారు.

# ఆయన కిషన్ రెడ్డి కాదు కిస్మత్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి...

కానీ రాజీవ్ గాంధీ, ఆయన కుటుంబం చేసిన త్యాగం తెలుసా అని ప్రశ్నించారు. వారి కుటుంబం దేశం కోసం ప్రాణాలర్పించిందన్నారు. తెలంగాణ కోసం కేటీఆర్ చేసిన త్యాగం ఏమిటో చెప్పాలని నిలదీశారు. భూములు, నిధులు, నియామకాల పేరుతో కేసీఆర్ కుటుంబం అడ్డంగా దోచుకుందని ధ్వజమెత్తారు. కానీ రాజీవ్ గాంధీ, ఆయన కుటుంబం చేసిన త్యాగం తెలుసా అని ప్రశ్నించారు. వారి కుటుంబం దేశం కోసం ప్రాణాలర్పించిందన్నారు. తెలంగాణ కోసం కేటీఆర్ చేసిన త్యాగం ఏమిటో చెప్పాలని నిలదీశారు. భూములు, నిధులు, నియామకాల పేరుతో కేసీఆర్ కుటుంబం అడ్డంగా దోచుకుందని ధ్వజమెత్తారు.

# ఈ నెల 9న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

హైదరాబాద్ డిసెంబర్ 6 (నిఘా న్యూస్): తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లను ఆహ్వానిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇందుకోసం వారిని సమయం ఇవ్వాలని కోరినట్లు చెప్పారు. వారు అపాయింట్ మెంట్ ఇస్తే ప్రభుత్వం తరఫున ఆహ్వానిస్తా మన్నారు. సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు విపక్ష నేతలను ఆహ్వానించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. కేసీఆర్, కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లను ఆహ్వానిస్తామని సీఎం రేవంత్ రెడ్డి నిన్ననే చెప్పారని గుర్తు చేశారు. వారు ఈ నెల 9న జరగనున్న ఈ కార్యక్రమానికి రావాలని విజ్ఞప్తి చేశారు.

# హరీశ్‌రావుతోపాటు కవిత నిర్బంధం

హైదరాబాద్ డిసెంబర్ 6 (నిఘా న్యూస్): ఎమ్మెల్యేలు, నేతల అక్రమల అరెస్టులకు నిరసనగా ట్యాంక్‌బండ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నాకు బీఆర్ఎస్ పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులను పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టు చేస్తున్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, ఎమ్మెల్సీలు కవిత, శంభీపూర్ రాజు, ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, పద్మారావు గౌడ్, కేపీ వివేకానంద, డాక్టర్ సంజయ్, బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను హౌస్ అరెస్టు చేశారు. కోకాపేటలోని హరీశ్‌రావు ఇంటి వద్ద పోలీసులు భారీగా మోహరించారు. ఆయన బయటకి వెళ్లనీయకుండా గృహ నిర్బంధం చేశారు. దీంతో పోలీసులతో హరీశ్‌రావు వాగ్వాదానికి దిగారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు నివాళులు అర్పించేందుకు వెళ్లకుండా ఈ నిర్బంధాలు ఎందుకని ప్రశ్నించారు. ఇక శుక్రవారం ఉదయం నుంచే ఎమ్మెల్సీ కవిత ఇంటికి పోలీసులు చేరుకున్నారు. ఆమెను ఇంట్లో నుంచి బయటకు రాకుండా చూస్తున్నారు. ఎమ్మెల్యే వివేకానంద, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును హౌస్ అరెస్టు చేసిన పోలీసులు. వారి నివాసాల వద్ద భారీగా మోహరించారు.

# రాష్ట్ర విపత్తు నిర్వహణ దళం ఆవిర్భావం

మొదటి పేజీ తరువాయి...

సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు, అధికారులు వాటిని పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడుతూ మహనీయులు అంబేద్కర్ స్ఫూర్తితో తెలంగాణ ఏర్పడిరదని, తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో స్వేచ్ఛను ఇచ్చిందన్నారు. ఇప్పటికే తాము ఆరు గ్యారెంటీలను ప్రవేశపెట్టామని, అదే రీతిలో ఏడో గ్యారంటీగా స్వేచ్ఛను అందించమని సీఎం అన్నారు. పోలీసులపై ఎటువంటి ఒత్తిడి లేకుండా కాంగ్రెస్ పాలన ఏడాది పూర్తి చేసుకుందని తెలిపారు. సైబర్ నేరాలను అరికట్టడంలో ప్రభుత్వం అన్ని విధాలా పోలీసులకు సహకరిస్తుందన్నారు. అలాగే గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వినియోగాన్ని తెలంగాణ పోలీసులు పూర్తి స్థాయిలో అడ్డుకుంటున్నారని, మరింత స్పీడ్ పెంచాల్సిన ఆవశ్యకత పోలీసులపై ఉందన్నారు. ఎలాంటి పైరవీలు లేకుండా పోలీస్ శాఖలో బదిలీల, పదోన్నతుల ప్రక్రియ పూర్తి చేసినట్లు సీఎం పునరుద్ఘాటించారు. హైదరాబాద్ అంటేనే డ్రగ్స్ విక్రయాలు నిర్వహించేందుకు భయపడే రీతిలో పోలీసులు విధులు నిర్వర్తించాలని సీఎం సూచించారు. అలాగే విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా కూడా పోలీస్ శాఖ కూడా తన వంతు భాధ్యత వహించాలని సీఎం సూచించారు. ట్రాఫిక్ విధుల్లోకి ట్రాన్స్ జెండర్స్ ను తీసుకొని ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి తమ ప్రభుత్వం చర్యలు తీసుకుందని, సమాజ నిర్లక్ష్యానికి గురైన వారి విధులను పోలీస్ శాఖ సద్వినియోగం చేసుకుంటుందని తెలిపారు. ఉగ్రవాదుల ముప్పు సమయంలో గ్రేహౌండ్స్ బలగాలు ప్రాణాలు అర్పిస్తే వారి కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక సహకారం అందిస్తూ తోడ్పడుతుందన్నారు. తెలంగాణ హోం గార్డ్స్ కి జీతాలు పెంచినట్లు సీఎం శుభవార్త చెప్పారు. ఎవరైనా హోం గార్డ్స్ విధుల్లో ప్రాణాలు అర్పిస్తే, వారి కుటుంబాలకు రూ.





5 లక్షలు అందిస్తామన్నారు. అంతేకాకుండా వారికి హెల్త్ కార్డ్ లు కూడా అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, కొత్త సంవత్సరంలో నూతన ఆదేశాలు అమలవుతాయని సీఎం అన్నారు. పోలీస్ కుటుంబాల పిల్లల చదువుల కోసం యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ కూడా ఏర్పాటు చేస్తున్నామని, అందుకు 50 ఎకరాలలో స్కూల్ నిర్మించడం జరుగుతుందని, హోం గార్డ్ నుండి డీజీపీ స్థాయి అధికారి పిల్లలకు ఉచిత విద్యను కార్పొరేట్ స్థాయిలో అందిస్తామని సీఎం వరాల జల్లు కురిపించారు. రాష్ట్రంలో సుమారు 94 వేల మంది పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్నారని, వారి కృషి ఉత్తమ విధులతోనే రాష్ట్రం శాంతిభద్రతల పరిరక్షణలో ఎప్పుడూ ముందంజలో ఉందని సీఎం అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర విపత్తు నిర్వహణ దళంను (ఎస్‌డీఆర్ఎఫ్) ప్రారంభించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా హోంశాఖ వేడుకలను నిర్వహించింది. ఈ క్రమంలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో దాదాపు రెండు వేల మంది సిబ్బందితో ఎస్‌డీఆర్ఎఫ్‌ను ఏర్పాటు చేశారు. రాష్ట్ర విపత్తు దళానికి చెందిన బోట్స్‌ను కూడా సీఎం ప్రారంభించారు. భారీ అగ్నిప్రమాదాలు, భూకంపం, వరదలు వంటి విపత్తులు సంభవించినప్పుడు ఈ దళం అత్యవసర సహాయక చర్యలు చేపట్టనుంది. అగ్నిమాపక కేంద్రాలు ఇక నుంచి ఎస్‌డీఆర్ఎఫ్ స్టేషన్లుగా రూపాంతరం చెందనున్నాయి. జుల్కై, ఆగస్ట్ నెలల్లో భారీ వర్షాలు కురవడంతో హైదరాబాద్, ఖమ్మం సహా పలు ప్రాంతాలు నీట మునిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి ఎన్‌డీఆర్ఎఫ్ తరహాలో సుశిక్షితుల్కైన దళం అవసరమని భావించి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో ఎస్‌డీఆర్ఎఫ్ ను ఏర్పాటు చేయడంతో పాటు దీనిని ఆధునికీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.35.03 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో ఆధునాతన పరికరాలు, కొత్త అగ్నిమాపక వాహనాలను కొనుగోలు చేసి సిబ్బందికి ఎస్‌డీఆర్ఎఫ్ ప్రాథమిక కోర్సులో శిక్షణ ఇప్పించారు.

# డీజిల్ వాహనాలు... ఔటర్ అవతలే నడవాలి

**నగరంలో ఎలక్ట్రిక్ ఆటోలకు మాత్రమే అనుమతులు**

**వాహనాల క్రమబద్దీకరణకు స్క్రాప్ పాలసీ**

**15 సంవత్సరాలు దాటిన వాహనాలకు కొత్త పాలసీ**

**వాయు కాలుష్యం వెదజల్లే వాహనాలపై దృష్టి**



హైదరాబాద్ డిసెంబర్ 6(నిఘా న్యూస్): ఇప్పటికే మహాలక్ష్మీ ఉచిత బస్సు పథకంతో ఇబ్బంది పడుతున్న ఆటోలకు ఇది మరో షాకింగ్ న్యూస్..! ఢల్లీలో పెరిగిపోతున్న వాయు కాలుష్యాన్ని దృష్టిలో పెట్టుకుని తెలంగాణ ప్రభుత్వ అలర్ట్ అయింది. వాయు కాలుష్యం ఎక్కువగా వెదజల్లే వాహనాల క్రమబద్దీకరణకు కొత్త పాలసీని అమలు చేయాలని నిర్ణయించింది తెలంగాణ ప్రభుత్వం. అందులో భాగంగా 15 సంవత్సరాలు దాటిన వాహనాలకు సరికొత్త స్క్రాప్ పాలసీని తీసుకొచ్చింది. అంతేకాకుండా డీజిల్ వాహనాలను నగర శివారు ప్రాంతాలకే పరిమితం చేయాలని భావిస్తోంది. కాలుష్యం ఎక్కువగా పెరిగి పోతుడడంతో హైదరాబాద్ మహానగరంలో డీజిల్ వాహనాలపై ఆంక్షలు విధించేందుకు సిద్ధమవుతోంది రాష్ట్ర ప్రభుత్వం. అందులో భాగంగా హైదరాబాద్‌లో నడుస్తున్న ఆర్టీసీ బస్సుల్లో 90 శాతం బస్సులు డీజిల్ వాహనాలే. అందుకని డీజిల్ బస్సులను ఔటర్ రింగ్ రోడ్డు అవతలకు తరలించాలని నిర్ణయించింది. ఇక, మూడు వేల కొత్త ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేసి హైదరాబాద్‌లో తిప్పనున్నారు. ఇక, బస్సుల తర్వాత అత్యధికంగా రోడ్ల మీద నడిచే వాహనాల్లో ఆటోలు కూడా ప్రధానం. అందుకనే డీజిల్‌తో నడిచే ఆటోలను కూడా ఔటర్ రింగ్ రోడ్డు బయటకు తరలించాలని రింగ్ రోడ్డు లోపల తిరిగేందకు ఎలక్ట్రిక్ ఆటోలకు మాత్రమే పర్మిషన్ ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచిస్తుంది.ఈ విషయాన్ని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి గురువారం జరిగిన రవాణా శాఖ ఉత్సవాల్లో ప్రకటించారు. భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన గాలి అందించాలంటే కాలుష్యరహిత నగరంగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేసుకొందామని సీఎం పిలుపునిచ్చారు. ప్రత్యేకంగా హైదరాబాద్ నగరాన్ని కాలుష్యం నుంచి కాపాడాలంటే ఎట్టి పరిస్థితుల్లో డీజిల్ వాహనాలు తిరగకూడదని చెప్పారు. డీజిల్ బస్సులను ఔటర్ రింగ్ రోడ్డు వరకే పరిమితం చేయాలని సూచించారు. అలాగే డీజిల్ ఆటోలను సైతం నగర శివారులకు తరలించాలని భావిస్తున్నట్లు తెలిపారు. అయితే, ఎలక్ట్రిక్ బస్సులు వాడాలనుకోవడం సరే, కానీ ఇప్పటికే మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు స్కీం తో ఆదాయ కోల్పోయిన ఆటోలకు ఇప్పుడు డీజిల్ ఆటోలకు సిటీలో తిరగనివ్వమని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే అది కచ్చితంగా షాకింగ్ న్యూస్ అంటున్నారు. అయితే దీనిపై ఇప్పుడు ఆటో యూనియన్ ఎలా స్పందిస్తాయో చూడాలి. హైదరాబాద్ మహానగరంలో దాదాపుగా ఆటోలన్ని ఎల్పీజీ తో నడుస్తూ ఉన్నాయి. అయితే హైదరాబాద్‌లో నడుస్తున్న డీజిల్ ఆటోల సంఖ్య ఎంత అనేది తేలితే ఈ నిర్ణయం వల్ల ఆటో యూనియన్ నుంచి వ్యతిరేకత ఎంత మేర వస్తుందనేది అంచనా వేయొచ్చు. కాలుష్యాన్ని తగ్గించాలనుకోవడం మంచి ఆలోచన. డీజిల్ వాహనాలను ఔటర్ రింగ్ రోడ్డు లోపల తిరగవద్దనుకునే ఆలోచన మంచిదే, కానీ దానివల్ల ఆటో వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలు మాత్రం నగరంలో డీజిల్ ఆటోలు తిరగకూడదని నిర్ణయం వల్ల ఇబ్బంది పడటం తప్పని పరిస్థితిలో కనిపిస్తుంది.



## ప్రజలపై భారం వేయకుండా...

# ఆర్థిక శాఖ బలోపేతం

**రాష్ట్రంలో అద్భుతంగా కాంగ్రెస్ పాలన**

**ఓర్వలేకనే బీఆర్ఎస్ ఆరోపణలు**

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

హైదరాబాద్ డిసెంబర్ 6(నిఘా న్యూస్): డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు కానుంది. బీఆర్ఎస్ నేతల విమర్శలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన చాలా అద్భుతంగా కొనసాగుతోందని అది ఓర్వలేక బీఆర్ఎస్ ప్రభుత్వం ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేకుండా గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చిన్నా భిన్నం చేసిందని మండి పడ్డారు. ప్రజలపై భారం వేయకుండా ఆర్థిక శాఖను ముందుకు కొనసాగిస్తున్నాం అన్నారు. ప్రపంచ వాతావరణం వల్ల గ్రీన్ ఎనర్జీ పై తెలంగాణ ప్రభుత్వం దృష్టి పెట్టిందని త్వరలోనే కొత్త విద్యుత్ పాలసీ తీసుకురాబోతునాం అని భట్టి విక్రమార్క అన్నారు.గత ప్రభుత్వం విద్యుత్ శాఖలో తీసుకున్న నిర్ణయాల వల్ల ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాం అని తీవ్రంగా మండిపడ్డారు. ఒక్క యాద్రాద్రి భద్రాద్రి పవర్ ప్లాంట్ల వద్ద గత ప్రభుత్వం నిర్ణయాల వల్ల ప్రతి ఏటా 170 కోట్లకు పైగా భారం పడిరదన్నారు. కొంతమంది స్వార్థం వల్ల విద్యుత్ రంగంలో ఆర్థిక భారం పడుతుందని భట్టి అన్నారు. ఛత్తీస్ ఘడ్ ఒప్పందాల వల్ల 630 ఆర్థిక భారం ప్రభుత్వంపై పడుతుందన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిచేసి యాదద్రిలో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అనుసంధానం చేయబోతున్నాం అని అన్నారు. గత ప్రభుత్వం తప్పుడు నిర్ణయాల వల్ల విద్యుత్ డిస్కంల పై దాదాపుగా 10వేల కోట్ల భారం పడుతుందని విమర్శలు గుప్పించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా 24 గంటల కరెంటు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. 50లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. భవిష్యత్తులో అన్ని రకాల విద్యుత్ ఉత్పత్తి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో కరెంట్ కోతలు లేకుండా చర్యలు తీసుకున్నామని. అన్ని రంగాలతో కూడిన విజన్ డాక్యుమెంట్ ప్లానింగ్ డిపార్ట్మెంట్ తయారు చేస్తోందన్నారు. ఈ సందర్భంగా 1.28 కోట్ల దరఖాస్తులు ప్రజా పాలనలో వచ్చాయని ఆనందం వ్యక్తం చేశారు.

# అంబేద్కర్ విగ్రహానికి తాళం వేసిన ప్రభుత్వం

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



హైదరాబాద్ డిసెంబర్ 6(నిఘా న్యూస్): అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. “అంబేద్కర్ వారసత్వం, లెగసీ సమాజానికి తెలియకూడదనే దురుద్దేశంతో, అంబేద్కర్ వ్యతిరేక ఆలోచనా విధానంతో ఆయన వర్ధంతిని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించడం లేదు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా అతిపెద్ద అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర ప్రభుత్వం కనీసం పూలమాల కూడా వెయ్యట్లేదు. దళితులందరికీ సమాజంలోని ప్రజలందరికీ స్ఫూర్తినిచ్చే అంబేద్కర్ భారీ విగ్రహాన్ని ఎందుకు నిర్లక్ష్యం చేస్తుందో రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పాలి. దీని వెనుక ఉన్న లక్ష్యాలను రాష్ట్ర ప్రభుత్వం తెలియజేయాలి. కేవలం కాంగ్రెస్ హై కమాండ్ ఉద్దేశాలతోనే అంబేద్కర్ విగ్రహానికి అవమానం చేస్తున్నారా అని కేటీఆర్ ప్రశ్నించారు. ప్రకాష్ అంబేద్కర్ చేత ప్రారంభించిన మహా విగ్రహానికి ఎందుకు అవమానం చేస్తుంది తాళాలు వేసి బంధించి కనీసం శుభ్రపరచకుండా ఎందుకు పెట్టింది. బీఆర్ఎస్ పైన అక్కసు ఉంటే దానిని అంబేద్కర్ విగ్రహం పైన ఎందుకు చూపిస్తున్నారు. అంబేద్కర్‌కు నివాళులు అర్పించకుండా అడ్డుకుంటుంది మమ్మల్ని కాదు అంబేద్కర్ వారసులను అంబేద్కర్ ఆలోచన విధానాన్ని. అంబేద్కర్‌కి నివాళులు అర్పించాలనే ఇంగిత సంస్కారం లేని కుసంస్కారి రేవంత్ రెడ్డి. ఖచ్చితంగా మేము ప్రభుత్వంలోకి రాగానే రాహుల్ గాంధీ తండ్రి విగ్రహం ఏర్పాటు చేసిన చోట తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఘనంగా ఏర్పాటు చేస్తాం. అమరవీరుల స్తూపానికి అంబేద్కర్ సచివాలయానికి మధ్యన ఉండాల్సింది ఖచ్చితంగా తెలంగాణ తల్లి విగ్రహం. అందుకే రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ తండ్రి విగ్రహం పంపాల్సిన చోటికి పంపిస్తాం. తెలంగాణ చరిత్రను మారుస్తామంటే ఊరుకునేది లేదని కేటీఆర్ మండిపడ్డారు.

# అంబేద్కర్‌కు కేసీఆర్ నివాళులు

హైదరాబాద్ డిసెంబర్ 6 (నిఘా న్యూస్): బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా దేశానికి వారందించిన సేవలను, అనితర సాధ్యమైన కృషిని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్మరించుకున్నారు. దేశ స్వాతంత్ర్య అనంతరకాలంలో ప్రపంచానికే ఆదర్శవంతమైన స్వయంపాలన కోసం రాజ్యాంగాన్ని అందించారని తెలిపారు. ఆర్థిక సామాజిక రాజకీయ సాంస్కృతిక తదితర రంగాల్లో అణగారిన వర్గాలకు సమాన వాటా సమన్యాయం దక్కేలా రాజ్యాంగాన్ని పొందుపరచడంలో బాబాసాహెబ్ కనబరిచిన దార్శనికత మహోన్నతమైన దని కేసీఆర్ కొనియాడారు. దేశంలో రాష్ట్రాల ఏర్పాటులో భాగంగా అంబేద్కర్ పొందుపరిచిన ఆర్టికల్ 3, ఈ దిశగా వారి దార్శనికత, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మార్గం చూపిందని గుర్తు చేశారు. వారి విశేష కృషిని, వారు అందించిన స్ఫూర్తిని చాటేందుకు ప్రపంచంలోనే అత్యంత మహోన్నతమైన రీతిలో వారి స్ఫురద్రూపాన్ని తెలంగాణాలో అత్యంత ఎత్తయిన విగ్రహం గా నిలుపుకున్నామన్నారు. దేశ పాలనకు తన రాజ్యాంగం ద్వారా బాటలు వేసిన బీఆర్ అంబేద్కర్ ఘనమైన కీర్తిని చాటేందుకు దేశ చరిత్రలోనే మునుపెన్నడూ లేనివిధంగా తెలంగాణ పాలనా భవనానికి ‘డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ స్టేట్ సెక్రటేరియట్’ అని పేరు పెట్టుకున్నామని తెలిపారు. వివక్షకు వ్యతిరేకంగా తన జీవితకాలం పోరాడిన అంబేద్కర్ అజరామర కీర్తిని ప్రపంచానికి చాటేందుకు తమ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు. అనేక విప్లవాత్మక కార్యక్రమాలను అమలు చేసిందని తెలిపారు. అంటరాని వర్గాలుగా తర తరాలుగా వివక్షకు గురవుతున్న దళిత సమాజాన్ని ఆర్థికంగా బలోపేతం చేసి వారి సామాజిక గౌరవం ఇనుమడిరప చేసే దిశగా, అంబేద్కర్ స్ఫూర్తితోనే నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం దళితబంధు పథకం అమలు చేసిందన్నారు. దళిత జీవితాల్లో వెలుగులు నింపే దిశగా దళిత బంధు సత్ఫలితాలు సాధించిందని తెలిపారు. అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ అన్ని రంగాల్లో వివక్ష లేని సమ సమాజ నిర్మాణానికి అవసరమైన కృషి చేయడం ద్వారానే, అంబేద్కర్ మహనీయునికి మనం ఘన నివాళి అర్పించగలమని కేసీఆర్ పేర్కొన్నారు.

# నగర శివారు పంచాయతీల విలీనానికి లైన్ క్లియర్

**పంచాయతీల విలీనాన్ని వ్యతిరేకిస్తూ మాజీ సర్పంచుల పిటిషన్**

**పిటిషన్‌ను కొట్టేసిన తెలంగాణ హైకోర్టు**

హైదరాబాద్ డిసెంబర్ 6 (నిఘా న్యూస్): ఓఆర్ఆర్ పరిధిలోని గ్రామాల విలీనానికి ల్కెన్ క్లియర్ అయింది. మున్సిపాలిటీల్లో 51 గ్రామాల విలీనానికి ప్రభుత్వం ఇచ్చిన ఆర్డినెన్స్‌కు హైకోర్టులో అడ్డంకులు తొలగిపోయాయి. పంచాయతీల విలీనాన్ని వ్యతిరేకిస్తూ మాజీ సర్పంచులు వేసిన పిటిషన్‌ను కొట్టేసింది హైకోర్ట్. పెద్ద అంబర్‌పేట, శంషాబాద్, నార్సింగి, తుక్కుగూడ, మేడ్చల్, దమ్మాయిగూడ, నాగారం, పోచారం, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, తూంకుంట మున్సిపాలిటీల్లో 51 గ్రామాలు విలీనం కానున్నాయి. మేడ్చల్ జిల్లాలో మొత్తం 28 గ్రామాలు ఏడు మున్సిపాలిటీల్లో విలీనం చేస్తున్నారు. అలాగే రంగారెడ్డి జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల్లో 12 గ్రామాలు, సంగారెడ్డి జిల్లాలో రెండు మున్సిపాలిటీల్లో 11 గ్రామాలు విలీనం కానున్నాయి. ఈ గ్రామాలన్నీ కూడా ఔటర్ రింగు రోడ్డుకు అనుకున్న గ్రామాలే. శివారు గ్రామాలు మున్సిపాలిటీల్లో విలీనం తర్వాత వీటన్నింటినీ గ్రేటర్‌లో కలిపే అవకాశం ఉంది. పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీలో బాచారం, గౌరెల్లి, తారామతిపేట పంచాయతీలు విలీనం కానున్నాయి. శంషాబాద్ మున్సిపాలిటీలో.. బహదూర్‌గూడ, పెద్దగోల్కొండ, చిన్నగోల్కొండ, హమీదుల్లానగర్, రషీద్ గూడ, ఘంసీమిగూడ విలీనం అవుతాయి. నార్సింగి మున్సిపాలిటీలో మీర్జాగూడ గ్రామపంచాయతీ విలీనం కానుంది. తుక్కుగూడ మున్సిపాలిటీలో హర్షగూడ గ్రామపంచాయతీ మేడ్చల్ మున్సిపాలిటీలో పూడూరు, రాయిలాపూర్ గ్రామపంచాయతీలు విలీనమవుతాయి. దమ్మాయిగూడ మున్సిపాలిటీలో కీసర, యాద్గిరిపల్లి, అంకిరెడ్డిపల్లి, చీర్యాల, నర్సపల్లి, తిమ్మాయిపల్లి గ్రామాలు కలవనున్నాయి. నాగారం మున్సిపాలిటీలో బోగారం, గోదాముకుంట, కరీంగూడ, రాంపల్లి దాయార గ్రామాలు విలీనమవుతాయి. పోచారం మున్సిపాలిటీలో వెంకటాపూర్, ప్రతాపసింగారం, కొర్రెముల, కాచివానిసింగారం, చౌదరిగూడ విలీనం కానున్నాయి. ఘట్‌కేసర్ మున్సిపాల్టీలో అంకుషాపూర్, ఔషాపూర్, మాదారం, ఏదులాబాద్, ఘనాపూర్, మర్పల్లిగూడ విలీనమవుతాయి. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో మునీరాబాద్, గౌడవెల్లి పంచాయతీలు, తూంకుంట మున్సిపాలిటీలో బొంరాసిపేట, శామీర్ పేట, బాబాగూడ పంచాయతీలు విలీనం కానున్నాయి. విలీన ప్రక్రియతో రెండు, మూడునెలల్లో జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలు ఇక్కడి గ్రామాల్లో జరిగే అవకాశం లేదు. ప్రస్తుతం కొనసాగుతున్న మున్సిపాలిటీల పదవీకాలం కూడా వచ్చే ఏడాది జనవరితో పూర్తికానుంది. ఆ తర్వాత ఇప్పుడు విలీనమైన 51 గ్రామపంచాయతీలతో కలిపి ఎన్నికలు నిర్వహించనున్నారు. మరోవైపు పంచాయతీల విలీనంపై ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీల్లో విలీనంతో తాము ఉపాధి పనులు కోల్పోవడంతో పాటు,పన్నుల భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.



ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్ పటేల్ తండ్రి ఆకారపు సత్యనారాయణ, చిన్న సోదరుడు ఆకారపు అఖిల్‌లు అనారోగ్యంతో ఉన్నందున వారిని శుక్రవారం తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి పరామర్శించారు.

–రామంతపూర్, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):

## రోడ్డు ప్రమాదంలో సాఫ్ట్ వేర్ ఉద్యోగికి తీవ్ర గాయాలు




**ప్రొద్దుటూరు, డిసెంబర్ 6 (నిఘాన్యూస్):** పట్టణంలోని ఎర్రగుంట్ల రోడ్డులో శుక్రవారం వేకువజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో సాఫ్ట్ వేర్ ఉద్యోగి ఉమామహేశ్వర్ రెడ్డి తీవ్రంగా గాయపడ్డాడు. దువ్వూరు మండలం మీర్జాఖాన్ పల్లికి చెందిన ఉమామహేశ్వర్ రెడ్డి పులివెందులలో జరిగే వివాహానికి పల్సర్ బైక్ లో బయలుదేరాడు. ఎర్రగుంట్ల రోడ్డులోని ఏకోపార్క్ సమీపంలోకి వెళ్ళగానే పల్సర్ బైక్ ఎద్దల బండిని ఢీకొంది. తీవ్రంగా గాయపడిన ఉమామహేశ్వర్ రెడ్డిని మెరుగైన చికిత్స కోసం కడప రిమ్స్ కు తరలించారు. ప్రస్తుతం అతని ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. కుటుంబ సభ్యులకు ప్రొద్దుటూరు అవుట్ పోస్ట్ పోలీసులు సమాచారం అందించారు.

## దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో జీవించాలి




**ప్రొద్దుటూరు, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో జీవించాలని ఆంధ్రప్రదేశ్ మదర్ థెరిస్సా దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు షాకీర్ హుస్సేన్ తెలిపారు. సమితి ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగుల మధ్య కేకు కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం జరపటం వల్ల దివ్యాంగులలో ఆత్మస్థైర్యం పెంచవచ్చని అన్నారు. దివ్యాంగులు ఎందులోనూ తీసిపోరని అన్నారు. వికాస్ విహార్ మానసిక దివ్యాంగుల కేంద్రం ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ రాణి మాట్లాడుతూ దివ్యాంగుల దినోత్సవం జరుపుకోవడం సంతోషకారంగా ఉందని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న షాకిర్ హుస్సేన్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో హనుమంత్ ఖాదర్ అహ్మతుల్లా ఖజా కమ్మ గిరి రాముడు తదితర దివ్యాంగుల పాల్గొన్నారు.

## గొర్ల కాపరుల సంఘం అధ్యక్షుడిగా దయ్యాల మహేష్



**భువనగిరి, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వీరవెల్లి గొర్ల కాపరుల సహకార సంఘం అధ్యక్షుడిగా దయ్యాల మహేష్ కురుమ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దయ్యాల మహేష్ కురుమ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను గొర్ల కాపరుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు కురుమ కులస్తులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం నుంచి రావలసిన అన్ని పథకాలను వచ్చే విధంగా చూస్తానని, వాటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా వేణుగౌడ్



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో జగద్గిరిగుట్ట 126 డివిజన్ పరిధిలో తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరిగుట్ట డివిజన్ యూత్ అధ్యక్షుడిగా రాణిగాని వేణుగౌడ్ గెలుపొందారు. ఈ సందర్భంగా వేణుగౌడ్ మాట్లాడుతూ తనను గెలిపించినజగద్గిరిగుట్టడివిజన్ ఓటర్లకు, మద్దతిచ్చిన నాయకులకు, మిత్రులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## అంబేద్కర్ విగ్రహానికి నివాలర్పించిన బీఆర్ఎస్



**బాలాపూర్, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో డా.బీఆర్.అంబేద్కర్ వర్థంతిని పుర స్కరించు కుని వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేశ్ గౌడ్ ఆధ్వర్యంలో బాలాపూర్ చౌరస్తా, జిల్లెలగూడ అంబేద్కర్ చౌరస్తాలలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, మీర్ పేట్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, కార్పొరేటర్లు లావణ్య, పద్మ, ధనలక్ష్మి, నాయకులు దీప్ లల్ చౌహాన్, ప్రభాకర్ రెడ్డి, బల్ రామ్ సిద్దాల భరత్, జామాల్పూర్ బలరాజ్, మీర్పేట్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు హాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ పాలనలో దళితులకు అగ్ర తాంబూలం

### మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



**ప్రొద్దుటూరు, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** వైసీపీ పాలనలో దళితులకు అగ్ర తాంబూలం ఇచ్చామని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. శుక్రవారం వైఎంఆర్ కాలనీలోని వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళితులంటే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు చులకన భావమని ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దళిత వ్యతిరేకి అన్నారు. గతంలో ఆయన దళితులను కించపరిచి మాట్లాడిన సమయంలో అంబేద్కర్ బ్రతికి వుంటే ఇప్పుడు బాధతో మరణించే వారన్నారు. అంబేద్కర్ ఆశయాలకు వ్యతిరేకంగా చంద్రబాబు పాలన సాగుతోందని విమర్శించారు. గత వైసీపీ ప్రభుత్వంలో దళితులకు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అగ్ర తాంబూలం ఇచ్చి గౌరవిస్తే చంద్రబాబు మాత్రం అందుకు వ్యతిరేకంగా పాలిస్తున్నారని దుయ్యబట్టారు. నేటి పరిస్థితులలో ప్రజలు అంబేద్కర్ లా మారి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అమరావతిలో ప్రపంచం గర్వించేలా అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ ప్రజా ప్రతినిధులు ఎల్లవేళలా అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగానే పనిచేస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీముని పల్లె లక్ష్మిదేవి, కౌన్సిలర్లు గుర్రం లావణ్య, మన్నె సత్యం, గరిశపాటి లక్ష్మిదేవి, నాయకులు భీముని పల్లె నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ చిత్రపటానికి రాచమల్లు నివాళులు



**ప్రొద్దుటూరు, డిసెంబర్ 6 (నిఘాన్యూస్):** బడుగు, బలహీన వర్గాల ప్రజలు, స్త్రీల కోసం పోరాడిన మహనీయుడు బి.ఆర్.అంబేద్కర్ అని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక వైఎంఆర్ కాలనీలోని వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి నివాసంలో ఆయన అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ నేడు భౌతికంగా మన మధ్య లేకున్నా దేశ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా జీవించే వుంటారని తెలిపారు. దేశ తలరాత వంటి రాజ్యాంగాన్ని దేశానికి అందించిన మహనీయుడని కొనియాడారు. పేదరికం, అంటరానితనంలో జీవించిన ఆయన నేడు దేశ ప్రజలచే నీరాజనాలు అందుకుంటున్నారని వివరించారు. దళితుల ఆత్మ గౌరవం కోసం, స్త్రీ ల హక్కుల పరిరక్షణ కోసం ఆయన ఉద్యమించారని గుర్తు చేశారు. అంబేద్కర్ ఆ కాలంలోనే బ్రాహ్మణ స్త్రీని వివాహమాడారని తెలిపారు. అటువంటి మహనీయుడిని మరవరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీముని పల్లె లక్ష్మిదేవి, కౌన్సిలర్లు గుర్రం లావణ్య, మన్నె సత్యం, గరిశపాటి లక్ష్మిదేవి, నాయకులు భీముని పల్లె నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ లో అంబేడ్కర్ వర్ధంతి వేడుకలు



**మల్లాపూర్, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత వ్యక్తి, భారత రత్న రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పరునాటి వెంకట్ ప్రసాద్ ఆధ్వర్యంలో మల్లాపూర్ ఓల్డ్ విలేజ్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద అరుంధతి సంఘం అధ్యక్షులు ఎడాల గణేష్ ల ఆధ్వర్యంలో ఎలిఫెంట్ సర్కిల్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన వర్ధంతి కార్యక్రమాల్లో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పాల్గొని ఆ మహనీయునికి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం ముఖ్య సలహాదారులు పి.జి.సుదర్శన్ ప్రధాన కార్యదర్శి కె.శంకర్ నర్సింహ ఎం.జితేందర్, అరుంధతి సంఘం ప్రధాన కార్యదర్శి కె.శివ వెంకట్ ప్రసాద్ లక్ష్మీపతి కె.రవి రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి మునిపల్లి సద్గుణ రావు మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ఉపాధ్యక్షులు జోష్ విక్టర్ మల్లాపూర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మక్తాల బాలరాజ్ గౌడ్ మాజీ డిసిసి అధ్యక్షులు ఎం.శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉప్పల్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యలకొండ రాజేష్, ఆముదాల కర్ణాకర్ గౌడ్ సిహెచ్ పర్వతాలు, మల్లాపూర్ ఎస్టి సెల్ అధ్యక్షులు మహేష్ నాయక్, మాజీ మల్లాపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి సంపత్ గౌడ్, రమేష్, నజ్మా, ఇజారాత్ భాను, అఖిల కాంగ్రెస్ శ్రేణులు, దళిత సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని రాజ్యాంగ నిర్మాతకు నివాళులు అర్పించారు.

# అంబేద్కర్ స్ఫూర్తితో ఐక్యంగా ఉద్యమిద్దాం

### డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్



**వరంగల్, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** ప్రపంచ మేధావి నవయుగ పురుషుడు భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఉద్యమ స్ఫూర్తితో ఐక్యంగా ఉద్యమించి హక్కులను సాధించుకుందామని, మనువాధుల చేర నుండి భారత రాజ్యాంగాన్ని రక్షించుకొవాల్సిన బాధ్యత మనపై ఉందని డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం దేవన్నపేట గ్రామంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా చుంచు నరేష్ మాట్లాడుతూ భారత దేశ ప్రజలకు తన ఆరోగ్యం పూర్తిగా క్షిణిస్తున్న, అణగారిన వర్గాలకు భారత రాజ్యాంగం రూపంలో హక్కులను ప్రవేశ పెడితే కొంతమంది మనువాధ శక్తులు రాజ్యాంగాన్ని మార్చేకుట్రలు చేస్తున్నారని, భారత రాజ్యాంగాన్ని, చట్టాన్ని, హక్కు లను కాపాడుకోని, ప్రశ్నించేతత్వాన్ని పెంపోందించుకోవాలన్నారు. ఈ రోజు దేశ ప్రజలందరికి చీకటి రోజని తను మరణించి రాజ్యాంగం రూపంలో మనకు వెలుగులు ప్రసాదించారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ దళిత వాది కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సందెల రవిందర్ (చిన్న), డిబిఎఫ్ జిల్లా సీనియర్ నాయకులు చుంచు రాజు, కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట ఎస్సీ సెల్ చైర్మన్ నందిపాక బాస్కర్,పోలేపల్లి రవి,కొప్పుల సంపత్, చుంచు సరేష్, డిబిఎఫ్ నాయకులు చుంచు సుందర్, సందెల అనిల్, చుంచు క్రాంతి,ఆరే సంతోష్, సందెల ప్రశాంత్, సందెల సంపత్, సుధాకర్ గౌడ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ ఆశయాలను యువత అధ్యయనం చేయాలి

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**హబ్సిగూడ, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచించారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా హబ్సిగూడ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత, అణగారినవర్గాల హక్కులకోసం, సమాజంలోని అసమానతలను రూపుమాపడానికి జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని మహిళాహక్కులకోసం పదవిని త్యాగం చేశారని గుర్తు చేశారు. అంబేద్కర్ చేసిన కృషిని సేవలను కొనియాడుతూ విద్య, రాజకీయ అంశాలు అభివృద్ధికి రెండు చిహ్నాలు అని గుర్తించిన మొదటి వ్యక్తి అంబేద్కర్ అని, ఆయన ఆశయాలను సాధించడంలో ముందుండి దేశ భవిష్యత్తులో మమేకం అయినప్పుడే అంబేద్కర్ కి నిజమైన నివాళి అవుతుందని ప్రతి భారతీయుని బాధ్యతలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, లక్ష్మీనారాయణ, సుక్క కిరణ్, యాదగిరి, కైలాసపతి, మనోహర్, వీరేందర్, సంజయ్ జైన్, దినేష్ చెట్టుకూరి నాని మెహబూబి, నరేందర్ రాజు చంద్రశేఖర్ కాలేరు నవీన్ యాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి

### పిర్జాదిగూడ నగరపాలక సంస్థ మేయర్ అమర్ సింగ్




**మేడిపల్లి, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** స్వతంత్ర సమరయోధుడు, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పిర్జాదిగూడ నగరపాలక సంస్థ మేయర్ అమర్ సింగ్ మహానేత చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత, అణగారిన వర్గాల హక్కులకోసం, సమాజంలోని అసమానతలను రూపుమాపడానికి జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. మహిళా హక్కుల కోసం పదవిని త్యాగం చేసిన మహనీయుడన్నారు. అంబేద్కర్ చేసిన కృషిని సేవలను కొనియాడుతూ విద్య, రాజకీయ అంశాలు అభివృద్ధికి రెండు చిహ్నాలని గుర్తించిన మొదటి వ్యక్తి అంబేద్కర్ అని ఆ మహానుభావుని ఆశయాలను సాధించడంలో ముందుండి దేశ భవిష్యత్తులో మమేకం అయినప్పుడే అంబేద్కర్ కి నిజమైన నివాళి అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ భీమ్ రెడ్డి నవీన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాడుగుల చంద్రారెడ్డి, పప్పుల అంజిరెడ్డి, పాశం బుచ్చి యాదవ్, పంగా ప్రణయ్ కుమార్, మణిరామ్ నాయక్, సిహెచ్,నరసింహారెడ్డి, సుక్క జయేందర్, బొటుమంచి సునీల్, కాటపాక కుమార్, తవిటి ప్రశాంత్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శం

### వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**పెబ్బేరు, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శనీయమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కొనియాడారు.డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పెబ్బేరు మండలంలోని రంగాపురం గ్రామంలో బస్టాండ్ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి పౌరుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చాలని, యువత రాజ్యాంగ నిర్మాతను ఆదర్శంగా తీసుకొని సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గంధం రంజిత్ కుమార్,సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య, మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు సురేందర్ గౌడ్ బూరమోని రాములు యాదవ్,యుగంధర్ రెడ్డి,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్,ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి దారపోగు వెంకటేష్,ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు బెరికి లక్ష్మన్న, శివ సాయి,గ్రామ నాయకులు గొడుగు పెద్ద ఎల్లస్వామి,దాది రాముడు,గొల్ల వెంకటయ్య,రాంపోగు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ లో ఘనంగా అంబేడ్కర్ వర్ధంతి



**ఉప్పల్, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఉప్పల్ క్రాస్ రోడ్ లో అంబేద్కర్ విగ్రహానికి ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నేటి యువత అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బాకారం లక్ష్మణ్ బజారు జగన్నాథ్ గౌడ్ లింగంపల్లి రామకృష్ణ లూకాస్ ఆకారపు అరుణ్ పటేల్ తుమ్మల దేవిరెడ్డి ఖజా మౌలానా మార్తా ఉపేందర్ రెడ్డి,అలుగుల అనీల్ కుమార్,వెంకటేష్ సేటు,నాగారం వెంకటేష్,అల్వాల భాస్కర్, భాస్కర్ రెడ్డి,జనగాం రామకృష్ణ,నవీన్ యాదవ్, కుమార్,పాస్తం శ్రీరాములు, జంగయ్య, బీరప్ప,రాములు,చంద్రశేఖర్ రెడ్డి,తోకట రాజు, కంచమిది శ్రీనివాస్, బాకారం అరుణ్,అన్వార్ పాషా, ప్రశాంత్ రెడ్డి,ఆఫ్జల్ భాయ్,సుబ్బా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో గోపూజ

### పెరవలిలో ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు

### డాక్టర్ మల్లు వేంకటరెడ్డి



**కర్నూలు, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మద్దికెర మండలం, పెరవలిలోని శ్రీ రాజ్యలక్ష్మి సమేత శ్రీ రంగనాథ స్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు శుక్రవారం గోపూజ, కుంకుమార్చన కార్యక్రమాలతో ఘనంగా ముగిశాయి. మూడు రోజుల పాటు డాక్టర్.ఎస్.దేవి దయానంద సింగ్ చే ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు, శుక్రవారం గోపూజ కుంకుమార్చన కార్యక్రమాలు భక్తులను అలరించాయి. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, ఆలయ కార్య నిర్వహణాధికారి రబ్బా వీరయ్య, ప్రధానార్చకులు కొమండూరి రంగనాథా చార్యులు, ధర్మ ప్రచార మండలి సభ్యులు ఎ.కోదండరాం, మాజీ సర్పంచ్ వెంకట రామవర్మ, మాజీ చైర్మన్ పుల్లారెడ్డి, దస్తగిరి గౌడ్, గ్రామ సర్పంచ్ కారుమంచి మల్లిఖార్జున, పారా రామచంద్ర ప్రసాద్, పురుషోత్తమ చౌదరి, ధర్మ ప్రసార ప్రముఖ్ డి. హనుమంతరావు రామలింగారెడ్డి, సీతారామి రెడ్డితో పాటు స్థానిక మహిళా భక్త బృందం సభ్యులు, భాగవత సమాజం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ బాటలో యువత పయనించాలి

### ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి



**ప్రొద్దుటూరు, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** ప్రతి ఒక్కరూ బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాటలో నడవాలని ఎమ్మెల్యే నంద్యాల వరద రాజుల రెడ్డి తెలిపారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మైదుకూరు రోడ్డు లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశంలో ప్రతి ఒక్కరు స్వేచ్ఛాయుత వాతావరణంలో జీవిస్తున్నారంటే మరియు బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలందరూ వాళ్లకు రావాల్సిన హక్కులు పొందుతున్నారంటే అది అంబేద్కర్ పుణ్యమేనని కొనియాడారు. డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గాలి పోతుల సుదర్శన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




అంబేద్కర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బైగళ్ళ ఓం ప్రకాష్ ఆధ్వర్యంలో గాయత్రి నగర్ చౌరస్తా మహనీయుల విగ్రహాల వద్ద జరిగిన భారతరత్న డా.బీఆర్. అంబేద్కర్ వర్ధంతి వేడుకల్లో మీర్పేట్ కార్పొరేటర్లు భైగల్ల బాలమణి, గజ్జెల రాంచందర్ ఆయనకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

*–బాలాపూర్, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):*

## రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు



**బాలాపూర్, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** బహుజన ఐక్య వేదిక ఆధ్వర్యంలో దాసరి బాబు అధ్యక్షతన డా బీఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దాసరి బాబు మాట్లాడుతూ ఆయన భారతరత్న, విశ్వవిజ్ఞాని, కోట్లాది ప్రజల విముక్తి ప్రదాత, ఆధునిక భారతదేశ పితామహుడని, ఆయన భౌతికంగా దూరమై నేటికి 68 వసంతాలు గడిచాయన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన నాయకులు రాజలింగం, గిరిజన సంఘం నాయకులు రఘు, నాగరాజు, సూపర్వైజర్ బాలకృష్ణ, బీసీ నాయకులు రవీందర్, మలికార్జున్, బి దయాకర్, రవి, డి ప్రభాకర్, యశోధ తదితరులు పాల్గొనారు.

## మహిళల సాధికారిత కోసం శిక్షణ తరగతులు



**మేడ్చల్ కలెక్టరేట్, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** అభయ అసోసియేషన్ ఫర్ ఎంపవర్మెంట్ ఆఫ్ ఉమెన్, కెనరా బ్యాంక్ సంయుక్త ఆధ్వర్యంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శివప్రసాద్ అధ్యక్షతన మహిళల సాధికారతపై శిక్షణ కార్యక్రమం ప్రారంభం అయ్యాయి. ఎంపిక చేసిన 30 మంది మహిళలకు డిజైనర్ బ్లౌసేస్, డిజిటల్ మార్కెటింగ్ పై నెల రోజులపాటు ఉచిత శిక్షణ ఇస్తారు. లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సి.శివప్రసాద్ ప్రోగ్రాం ని ప్రారంభం చేసి మహిళల కోసం నియమించిన పలు ప్రభుత్వ పథకాలను, బ్యాంకు రుణాలను, తెలియజేశారు. మన తెలంగాణా ప్రభుత్వం తెలిపిన విధంగా మహిళల సాధికారతలో వ్యాపారవేత్తలుగా ఎదగాలంటే కావలసిన క్వాలిటీ పద్ధతులను ఆయన తెలిపారు, మహిళా సాధికారతకై కృషి చేస్తున్న అభయ అసోసియేషన్ ఎన్జీఓ వారిని ఆయన అభినందించారు. ఆసక్తితో పాల్గొన్న మహిళలందరిని అభినందిస్తూ ఇటువంటి ట్రైనింగ్స్ ద్వారా మంచి నాలెడ్జ్ స్కిల్స్ తో పాటు మంచి భవిష్యత్తు కూడా ఉంటుందని అభయ అధ్యక్షురాలు ధెరం ఉష తెలిపారు. ఈ కార్యక్రమంలో అభయ సభ్యులు భాను, షకీలా, అనిత కోమలారెడ్డి పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు స్నాక్స్ అందజేత

### మాజీ ఎంపీపీ జనగామ శరత్ రావు



**ముస్తాబాద్, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల కోసం సాయంత్రం పూట స్టడీ అవర్ నిర్వహించడం జరుగుతుంది. విద్యార్థులను మంచి విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు స్టడీ హవర్ నిర్వహించడంతో ఆకలితో ఆకలితో నీరసించిపోకుండా ఉండడానికి మాజీ ఎంపీపీ జనగామ శరత్ రావు సహకారంతో విద్యార్థులకు పాఠశాల చైర్మన్ ముచ్చర్ల భార్గవి చేతుల మీదుగా స్నాక్స్ వితరణ చేయడం జరిగింది. జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురభి రాధా కిషన్ రావు పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల చేత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి ఉత్తీర్ణత శాతంతో పాటు విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు.

## ఆసుపత్రి సూపరింటెండెంట్ గా డా.దుర్గలత



**శంషాబాద్, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** శంషాబాద్ లోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో చిన్నపిల్లల వైద్యనిపుణులు డాక్టర్ దుర్గలత ఆసుపత్రి సూపరింటెండెంట్ గా పదవి బాధ్యతలు స్వీకరించారు. పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం డాక్టర్లు, వైద్య సిబ్బంది వీరికి పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇకనుండి ఇంకా బరువు బాధ్యతలు పెరిగాయని తెలిపారు. ఉన్నత వైద్యాధికారులు నమ్మకంతో పదవి బాధ్యతలు అప్పగించడంతో, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఆసుపత్రి పరిపాలన సజావుగా సాగడానికి కృషి చేస్తానని వెల్లడించారు.

# రెవిన్యూ సదస్సులతో భూ సమస్యల పరిష్కారం

### ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి




**ప్రొద్దుటూరు, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోన్న రెవిన్యూ సదస్సుల ద్వారా ప్రజలు భూ సమస్యల పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి సూచించారు. శుక్రవారం స్థానిక నెహ్రూ రోడ్డులోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలు, రెవెన్యూ వివాదాలు అన్నింటికీ పరిష్కార మార్గం చూపడానికి ఈనెల 6వ తేదీ నుండి వచ్చేనెల జనవరి 8వ తేదీ వరకు గ్రామాలు, మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో ప్రజలు, రైతులు వారి సమస్యలను అధికారులకు తెలియజేసి పరిష్కారం పొందాలన్నారు. అలాగే ప్రతి ఇంటికి వీఆర్వో, ఆర్ ఐ, తహసిల్దార్, రెవెన్యూ సిబ్బంది రికార్డులతో వచ్చి ప్రజలకు అవసరమైన వివరాలను తెలియజేస్తారని వాటిని పరిశీలించి ఏవైనా మార్పులుంటే వాటిని విచారణ చేసి సరి చేస్తారని వివరించారు. భూ రికార్డులకు సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు పరిశీలించుకున్న తర్వాత ప్రజల నుండి ఆమోదపత్రం కూడా తీసుకుంటామన్నారు. గ్రామ సభల్లో రెవెన్యూ సిబ్బంది అర్జీలకు స్వీకరించి ఫిర్యాదుదారునికి రసీదు ఇచ్చి ఆన్లైన్లో నమోదు చేస్తారన్నారు. అలాగే పట్టాదారు రైతు ఆధారు నెంబరు, ఫోన్ నెంబరు, సర్వే నెంబరు లాంటి అంశాలను పరిశీలించుకోవచ్చునని తెలిపారు. ఏదైనా పొరపాట్లు దొర్లితే వాటిని అక్కడికక్కడే మార్పులు చేపట్టడం జరుగుతుందన్నారు. రెవెన్యూ రికార్డుల్లో తప్పులు దొర్లినా వాటిని మార్పులు చేస్తామన్నారు. గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తులు నిశితంగా పరిశీలించి సమస్యలకు పరిష్కార మార్గం చూపుతారని తెలిపారు. ప్రతి ఒక్కరూ గ్రామసభల్లో పాల్గొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జిలానీ బాష, మహ్మద్ గౌస్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘు రామిరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ చౌడం వెంకట కొండయ్య, టిడిపి నాయకులు పగిడాల దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి

### ముస్తాబద్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**ముస్తాబాద్, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని, విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారిస్తు విలేజ్ పోలీస్ అధికారులు విధిగా గ్రామాల్లో పర్యటించలని జిల్లా ఎస్పీ గారు సూచించారు. ఈరోజు వార్షిక తనిఖీలో భాగంగా ముస్తాబాద్ మండల పోలీస్ స్టేషన్ తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలు, 5 ఎస్ అమలు తీరు రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్ని విభాగాలను తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. పెండింగ్ లో ఉన్న కేసులపై రివ్యూ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించే విధంగా విధులు నిర్వర్తించాలని, పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ విలేజ్ పోలీస్ అధికారులు గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు. పాత నేరస్థులపై నిఘా ఉంచాలని,నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రజలతో సత్సంబంధాలను మెరుగు పరచుకుంటూ ప్రజలకు గంజాయి వలన కలుగు అనర్థాలు,మహిళ చట్టాలు, సైబర్ నేరాలు, మొదలగు వాటిపై అవగాహన కల్పించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలకు, వ్యాపారస్థులకు సీసీ కెమెరాల ఉపయోగం, నేర నియాత్రణలో సీసీ కెమెరాల ప్రముఖ్యాత గురించి అవగాహన కల్పిస్తూ సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. పోలీస్ శాఖ ఉపయోగిస్తున్న టెక్నాలజీపై అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. అనంతరం స్టేషన్ పరిధిలోని వృద్ధులకు, మహిళలకు దుప్పట్లు, యువతకు స్పోర్ట్స్ టి షర్ట్స్ జిల్లా ఎస్పీ అందించారు. వారి వెంట డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ మొగిలి,ముస్తాబాద్ ఎస్ఐ గణేష్ సిబ్బంది ఉన్నారు.

# పాఠశాలను తనిఖీ చేసిన బీఆర్ఎస్ నాయకులు



**పహాడీషరీఫ్, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** మహేశ్వరం శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి ఆదేశానుసారం బాలాపూర్ మండల జల్పల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్నం భోజనాన్ని జల్పల్లి బీఆర్ఎస్ పార్టీ నాయకులు తనిఖీ చేశారు. విద్యార్థులతో పాటు భోజనం చేస్తూ నిత్యం అందించే భోజనం నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. జల్పల్లి మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంజాల అర్జున్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సయ్యద్ ఇద్రీష్ మాట్లాడుతూ పాఠశాల స్టోర్ రూములో బియ్యానికి పురుగులు పట్టి ఉన్నాయన్నారు. సన్న బియ్యానికి బదులుగా దొడ్డు బియ్యం పెడుతున్నారు. 30 మంది విద్యార్థులు ఇంటినుండి భోజన బాక్సులు తెచ్చుకుంటున్నారన్నారు. ఎందుకిలా చేస్తున్నారని స్కూల్ హెడ్మాస్టర్ని, సిబ్బందిని విచారించగా ప్రభుత్వం పంపిణీ చేసే బియ్యం అలా వస్తున్నాయి మే మేమి చేయగలం అని పేర్కొన్నారు. కొందరు విద్యార్థులు ఇంటి నుండి భోజనం తెచ్చుకుంటున్నారని గత ప్రభుత్వంలో చాలా బాగుండేదని వారు చెప్పారన్నారు. ఎటువంటి ఇబ్బందులూ కలిగిన విద్యార్థులకు ఎల్లవేళలా అండగా మేము ఉంటామని ఏంజాల అర్జున్, సయ్యద్ ఇద్రీష్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు జాంగిర్ సిద్దు బి.అరవింద్ కుమార్ వై.శ్రీనాథ్ సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**వలిగొండ, డిసెంబర్ 6 (నిఘాన్యూస్):** వలిగొండ మాల మహానాడు మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాల మహానాడు మండల అధ్యక్షులు కూచిమల్ల నాగేష్ మాట్లాడుతూ భారతదేశ ప్రజలందరికి రాజ్యాంగం ద్వారా హక్కులు కల్పించిన నిఘంటువు, ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ప్రతి ఒక్కరు అంబేద్కర్ సూచించిన బాటలోనే నడుచుకుంటూ ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లినప్పుడే ఆయనకు నిజమైన ఘన నివాళులు అర్పించిన వారమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మామిండ్ల రత్నయ్య, జిల్లా అధ్యక్షులు పెరుమాండ్ల యాదయ్య, సీనియర్ నాయకులు రాపోలు పవన్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి కాశమల్ల శేఖర్ కోశాధికారి చలిచీమల కృష్ణ, సహాయ కార్యదర్శులు కట్ట సురేష్, వలమల్ల బిక్షపతి, బీసీ సంఘం అధ్యక్షులు సాయిని యాదగిరి, ఎమ్మార్పీఎస్ నాయకులు పల్లెర్ల రామచందర్, బేడ బుడగ జంగాల జిల్లా నాయకులు ముత్తు, గుర్నాథ్ పల్లి గ్రామ అధ్యక్షులు జక్క స్వామి మొగిలిపాక గ్రామ అధ్యక్షులు చలిచీమల నరసింహా నాయకులు కట్ట దానయ్య, వీసం రాజు, మామిండ్ల నరసింహా తదితరులు పాల్గొన్నారు.

# ఊర కుక్కల బెడదతో జనం బేజార్



### ఆజాద్ నగర్-ప్రేంనగర్ లలో తీవ్రమైన కుక్కల బెడద

**అంబర్ పేట, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** అంబర్ పేట డివిజన్ లోని ఆజాద్ నగర్ ప్రేంనగర్ బస్తీలలో ఊర కుక్కల బెడద తీవ్రమై ప్రజలు ఆందోళన గురవుతున్నారు. ఇటీవల ప్రేంనగర్ లో ఓ యువకుడితో పాటు పలువురిపై కుక్కలు మూకుమ్మడిగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. ఈ కుక్కల బెడదను ఆరికట్టాలని డిమాండ్ చేస్తూ అలీకేఫ్ ఫారం గేట్ లోని జిహెచ్ఎంసి కుక్కల కుటుంబ నియంత్రణ కేంద్రం వద్ద అజాద్ నగర్ – ప్రేమ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు శుక్రవారం ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.కె.పాషాబాయ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కారంగుల లింగారావు, ప్రధాన కార్యదర్శి రఘు, ఉపాధ్యక్షుడు మనోజ్ యాదవ్, ప్రతినిధులు ఎండీ నాసర్, రమేష్, అభినయ్ సింగ్, శ్రీకాంత్, సురేందర్, శ్రీనివాస్ రావులుకేంద్రం మేనేజర్ రమేష్ను కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. అయితే అంబర్ పేట్ అలీ కేఫ్ ఫారం గేట్ లో ఉన్న కేంద్రం నార్త్ జోన్, ఖైరతాబాద్ సర్కిల్ కిందకు వస్తుందని, అంబర్ పేట ఆజాద్ ప్రేంనగర్ బస్తీలు తమ పరిధిలోకి రావని చెప్పారు. ఈ బస్తీలు కూకట్ పల్లిలో ఉన్న కేంద్రం పరిధిలోకి వస్తాయన్నారు. దీంతో అసోసియేషన్ ప్రతినిధులు నార్త్ జోన్ డైరెక్టర్ చక్రపాణి దృష్టికి విషయాన్ని తీసుకురాగా, సంబంధిత అధికారులకు సమస్యను తెలియజేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ ఆజాద్ నగర్,ప్రేంనగర్ బస్తీలలో నిత్యం కుక్కల బెడద తీవ్రమైందన్నాని ఆందోళన వ్యక్తం చేశారు. రాత్రులు కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ దారిన పోయే వారిపై దాడులు చేస్తూ కరుస్తున్నాయని వారు తెలిపారు. దీంతో రాత్రిపూట బయటకు రావాలంటేనే భయమేస్తుందని పేర్కొన్నారు. ఇంటి బయట నిలిపిన ద్విచక్ర వాహనాల సీట్లను సైతం కుక్కలు చింపి వేస్తున్నాయని వారు గుర్తు చేశారు. అధికారులు స్పందించి కుక్కల బెడద నియంత్రణకు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



**నాచారం, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** నాచారం ఓల్డ్ విలేజ్లో 54 లక్షల రూపాయలు వ్యయంతో సిమెంటు రోడ్డు నిర్మాణ పనులను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ శాంతితో కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు చాలా సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. నాచారం ఓల్డ్ విలేజ్ కు ఎందరో ప్రజాప్రతినిధులు వచ్చారు. కానీ భూగర్భ డ్రైనేజీ నిర్మాణం చేయించలేక పోయారు. అలాంటిది కార్పొరేటర్ శాంతి చొరవ తీసుకొని సుమారు కోటి రూపాయలతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణం చేయించి నందుకు అలాగే మంచినీటి సమస్యలు, లో ప్రెజర్ సమస్యలు, పరిష్కరించి 54 లక్షలతో సిమెంట్ రోడ్లు వేయిస్తున్నందుకు ఎమ్మెల్యేకు కార్పొరేటర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఈ బాలకృష్ణ, ఎ ఈ కీర్తి, వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, స్థానిక బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు నాచారం ఓల్డ్ విలేజ్ ప్రజలు, సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.

## ధర్మారంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**ధర్మపురి, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 168వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. మల్లాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి,జై భీమ్ జై అంబేద్కర్ నినాదాలు చేస్తూ నివాళులు అర్పించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా గ్రామంలో యువకులు,మహిళలు కొవ్వొత్తులు వెలిగించి ర్యాలీ నిర్వహించి, మహాభావుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ అందరికీ సమాన విద్య,ఆరోగ్యం, ఉపాధి, రక్షణ, నివాసం భావా ప్రకటన, సమన్యాయం రాజ్యాంగంలో పొందుపరిచిన భారత పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ శతరాజుల సుమన్,మాజీ చైర్మన్ సుంచు మల్లేశం, సీనియర్ దళిత నాయకులు బొల్లి నందయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ శ్రీ మద్ది దొరసానమ్మ విగ్రహ ప్రతిష్ట



**రామంతపూర్, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** రామంతపూర్ మధుర నగర్ లో శ్రీ శ్రీ మద్ది దొరసానమ్మ విగ్రహ ప్రతిష్టా కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. కార్యనిర్వాక అర్చకులు మోత్కూరి శేఖర్ బాబు శర్మ, మోత్కూరు ప్రవీణ్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ప్రతిష్ట కార్యక్రమం జరిగింది. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పరమేశ్వర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ఎండి.రఫీక్, ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్, మల్లికార్జున స్వామి దేవాలయం చైర్మన్ నామ్ రాజి రెడ్డి నామ్ బుచ్చి రెడ్డి, నామ్ సత్తి రెడ్డి, కాసర్ల శేఖర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, వెంకటేష్ గుప్తా, బాలకృష్ణ రెడ్డి, సురేందర్ రెడ్డి,జలంధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహేష్ యాదవ్,సాయి, సురం శంకర్, నాంచారయ్య భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




స్వాతి ఆర్ట్స్ కమిషన్స్ గోల్డెన్ సిల్వర్ అవార్డుకు ఎంపికైన బెల్లంకొండ మండల బీసీ సెల్ అధ్యక్షులు గుంజ గంగారావుకు శుక్రవారం అవార్డుని రవీంద్ర భారతి ఫౌండేషన్ చైర్మన్ గిరి రాజు అందజేశారు.

*–బెల్లంకొండ, డిసెంబర్ 6 (నిఘా న్యూస్)*

## బిఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్టులు



**మేడ్చల్, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** బిఆర్ఎస్ అగ్ర నేతల అరెస్టుకు నిరసనగా ఆ పార్టీ నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ఇచ్చిన పిలుపుమేరకు మేడ్చల్, గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలో పలువురు బిఆర్ఎస్ నేతలను ముందస్తు అరెస్టు లు చేశారు. మేడ్చెల్ లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్ బిఆర్ఎస్ నేతలు ఉగ్గు శంకర్ విష్ణు చారి ల ను అదుపులోకి తీసుకున్నారు. ఇటు గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలో కౌన్సిలర్లు అమరం జైపాల్ రెడ్డి, అమరం హేమంత్ రెడ్డి, బాలరాజును అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామని వార్తలు తెలిపారు.

## మెఘా లోక్ అదాలత్ ను వినియోగించుకోండి

### మేడ్చల్ ట్రాఫిక్ సిఐ హనుమాన్ గౌడ్



**మేడ్చల్, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** ఈనెల 7, 11, 14 తేదీలలో నిర్వహించు మెఘా లోక్ అదాలత్ ను వినియోగించు కోవాలని మేడ్చల్ ట్రాఫిక్ సిఐ హనుమాన్ గౌడ్ తెలిపారు. మేడ్చల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్, లైసెన్స్ లేని కేసులు పెండింగ్ ఉన్నవారు లో మెగా లోక్ అదాలత్ లో పాల్గొనవచ్చని ట్రాఫిక్ సిఐ హనుమాన్ గౌడ్ పేర్కొన్నారు. లోక్ అదాలత్ లో పాల్గొనేవారు ఒరిజినల్ డ్రైవింగ్ లైసెన్స్, ఆర్ సి జిరాక్స్ కాపీ, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీతో మేడ్చల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని సూచించారు. పూర్తి సమాచారం కోసం 87125 12217, లేదా 8712511349 నెంబర్ లో సంప్రదించవచ్చని సీఐ హనుమాన్ గౌడ్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గుండ్ల పోచంపల్లిలో అంబేడ్కర్ వర్ధంతి వేడుకలు



**మేడ్చల్, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని కండ్లకోయలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యాదయ్య ఎర్రోళ శ్రీనివాస్ ఎర్రోళ నర్సింగ్ సమక్షంలో అయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా కండ్లకోయ మాజీ సర్పంచులు ఎస్.రవీందర్ గౌడ్ కందాడి నరేందర్ రెడ్డి కర్రోళ స్వామి హరిబాబు రెడ్డి, రవీందర్ రెడ్డి, ఎస్.రాజేందర్ వై.సాయిలు వై.రాజు వై.దేవేందర్, సిద్దు యాదయ్య చందర్, మస్త్య సహకార సంఘము అధ్యక్షులు శ్రీకాంత్ లు పాల్గొన్నారు.

## రిజర్వేషన్లు... సమంగా అందజేయడమే అంబేద్కర్ ఆశయం

### ఖేడ్ ఎమ్మార్పీఎస్ కన్వీనర్ అలిగే జీవన్



**నిజాంపేట్, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** అణగారిన కులాలకు రిజర్వేషన్‌లు సమానంగా పంచుకోవడమే బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయం అని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఖేడ్ కన్వీనర్ అలిగే జీవన్ అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జనాభా దమాషా ప్రకారం రిజర్వేషన్ లు పంచుకోవాలని, సుప్రీం తీర్పును ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ 59 ఉపకులాలకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగిల్ గిద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



**అశ్వారావుపేట, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** అశ్వరావుపేట మండలం వినాయకపురంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. సంఘం సభ్యులు జక్కుల జగదీశ్వరరావు మాట్లాడుతూ సమాజంలో అసమానతలను తొలగించేందుకు అంబేద్కర్ విశేష కృషి చేశారని కొనియాడారు.

# కబడ్డీలో పత్తిపాక జట్టు గెలుపు

**ధర్మపురి, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండల కేంద్రంలో నెహ్రూ యువ కేంద్రం, యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ క్రీడలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ శాఖ మండల అధ్యక్షులు ఉదయ్, టిజిఆర్ఎస్ అండ్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ విద్యాసాగర్ రావు, టిఆర్ఐటిఏ అధ్యక్షుడు సంజు అతిథులుగా హాజరై స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి, క్రీడ పోటీలు ప్రారంభించారు. క్రీడలలో కబడ్డీ ప్రథమ బహుమతి పత్తిపాక గ్రామానికి చెందిన యూత్ టీం, ద్వితీయ బహుమతి టిజిఆర్ఎస్ జెఆర్ టీం దక్కించుకున్నాయి. వాలీబాల్ ప్రథమ బహుమతి కమ్మర్ ఖాన్ పేట, ద్వితీయ బహుమతి పరుగు పందెంలో రంజిత్, రాకేష్, సాయి, షటిల్ గేమ్ లో మొదటి బహుమతి అస్లం, ద్వితీయ బహుమతి వికాస్ విజేతలుగా నిలిచారు. క్రీడలకు హాజరైన అతిథులు గెలుపొందిన టీం సభ్యులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజేష్, ఉపాధ్యక్షుడు రిషి ఇర్ఫాన్, జూడో సీనియర్



ప్లేయర్ మహేష్, పీటీలుగా శ్రీధర్, లక్ష్మణ్ వ్యవహరించారు.

# ప్రజలు భరించే స్థాయిలోనే.. వైద్య సేవల వ్యయం ఉండాలి

- వినాయక మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభం
- హాజరైన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

**తాండూరు, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. తాండూరు పట్టణంలోని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విఠల్ నాయక్ నూతన వినాయక మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ నిర్మించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ప్రభుత్వ చీఫ్ వీప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. అనారోగ్యంతో ఆసుపత్రికి వచ్చిన ప్రజలకు అందుబాటు ధరలో మెరుగైన వైద్య సేవలు అందించాలని వెల్లడించారు. ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో నగరాలకు వెళ్లి చికిత్స చేసుకునేందుకు చాలా సమయం పడుతుందని కావున వినాయక మల్టీ



స్పెషాలిటీ హాస్పిటల్ లో నాణ్యమైన వైద్య సేవలు అందించాలని అన్నారు. ఆసుపత్రి యాజమాన్యానికి అభినందించారు. ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ స్వప్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డాక్టర్లు, తదితరులు ఉన్నారు.

# తూప్రాన్ లో అంబేద్కర్ వర్ధంతి

**తూప్రాన్, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** తూప్రాన్ మున్సిపాలిటీ పరిధి పడాలపల్లిలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కానుకుంట బాబు ఆధ్వర్యంలో వర్ధంతి దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బ్రాహ్మణపల్లి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ వెంకట గౌడ్ హాజరై పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షులు కానుకుంట సుదర్శన్, ముఖదం సుధాకర్, నంది సురేష్, ముఖద్దం నరసింగరావు, మాజీ ఉపాధ్యక్షులు కానుకుంట సురేష్, అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు మాసాయిపేట శ్రీనివాస్, అంబేద్కర్ సంఘం



ఉపాధ్యక్షులు దప్పు స్వామీ, యువజన కార్యదర్శి నంది భూపతి రావు, సంఘం సలహాదారులు నంది విజయకుమార్, నంది రాములు తదితరులు పాల్గొన్న ఈ సభలో బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్ వెంకట గౌడ్ మాట్లాడుతూ అసమానతల నిచ్చెన మెట్ల వ్యవస్థను మార్చడానికి బాబా సాహెబ్ అంబేద్కర్ తన జీవితాంతం పోరాడి దళితులకు ఎన్నో అవకాశాలు కల్పించడానికి బాటలు వేశారన్నారు. బడుగు బలహీన వర్గాల వారికి రిజర్వేషన్లు కల్పించి విద్య, ఉద్యోగ రంగాలలో అవకాశాలు వస్తున్నాయన్నారు, రాజ్యాంగం ద్వారానే మన హక్కులు సాధించుకో గలమని తెలియజేశారు.

# ఎయిడ్స్ పట్ల అవగాహనే ఆయుధం

### ఆరోగ్య విస్తరణ అధికారి శాంసన్

**బెల్లంకొండ, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** వరల్డ్ ఎయిడ్స్ డే వారోత్సవాలు సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని దొడ్లేరు లో ప్రదర్శన అవగాహన జరిగింది. ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ మాట్లాడుతూ ఎయిడ్స్ మహమ్మారిపై ప్రతి ఒక్కరిలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు ఈ సంవత్సరం థీమ్ మంచి మార్గంలో పయనిద్దాం అని పేర్కొన్నారు. హెచ్ఐవి నిర్మూలన మనందరి బాధ్యతని అది అవగాహనతో సాధ్యమవుతుందన్నారు ఎయిడ్స్ వ్యాధికి మందు లేదని నివారణ ఒక్కటే మార్గమని దాని నియంత్రించడం మన కర్తవమని ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు హెచ్ఐవి అంటే అదో భయంకరమైన వ్యాధి అనే అపోహలను తొలగించాలన్నారు. జలుబు దగ్గు షేక్ హ్యాండ్ ద్వారా హెచ్ఐవి వ్యాపించదని అసు రక్షిత లైంగిక




సంభోగం, హెచ్ఐవి సోకిన వ్యక్తి రక్తం మరొకరికి ఇవ్వటం ద్వారా మాత్రమే వ్యాపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భూలక్ష్మి ఆరోగ్య కార్యకర్త అనుపమ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోదాడలో అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులు

**కోదాడ, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** కోదాడ పట్టణం అంబేద్కర్ కాలనీలో బీఆర్ఎస్ పార్టీ 20వ వార్డు అధ్యక్షుడు అన్నేపాక కోటేశ్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కోదాడ మున్సిపల్ కౌన్సిలర్ బెజవాడ శిరీష, డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేయడం జరిగింది. ఈ సందర్భంగా బెజవాడ శిరీష మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత అని, పేదవర్గాల భాగ్య విధాత అని, యావత్ భరతజాతి స్ఫూర్తి ప్రదాత డా.బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని జరుపుకోవడం చాలా గొప్ప విషయం అని, ఎందుకంటే డా.అంబేద్కర్ భారత ప్రజలందరూ సమానత్వంతో సార్వభౌమత్వంతో జీవించటానికి పోరాటాలు చేసి భారత రాజ్యాంగాన్ని రచించి భారతీయులందరూ సమానులే అని భిన్నత్వంలో ఏకత్వాన్ని తీసుకువచ్చిన గొప్ప నాయకుడు, సమీకరించు బోధించు పోరాడు అని మాటలు చెప్పినా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత ప్రజలందరిలో పోరాట ప్రతిమను నింపారని, అలాంటి మహనీయుడి వర్ధంతిని భారతదేశంలో ఉన్నటువంటి దళితులే కాకుండా గిరిజనులు, బహుజనులు, మైనార్టీ వర్గాలు పేదప్రజలందరకీ రిజర్వేషన్ కల్పించడం జరిగింది. అలాగే దేశంలో ఉన్న ప్రతీ ఒక్కరికీ స్వేఛ్ఛా సమానత్వం, సౌభ్రాతృత్వం ఇలాంటి హక్కులు కల్పించడం జరిగింది. కాబట్టి దేశంలో నివసిస్తున్న ప్రతీ ఒక్కరు కూడా అంబేద్కర్ వర్ధంతిలు జయంతులు చేయడం



ద్వారా, ఆ మహనీయుని తలుచుకొని గొప్ప విషయాలు నేర్చుకుంటారని, అంబేద్కర్ ఆశయాలతో స్ఫూర్తి నింపుకుంటారని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ 20వ వార్డు అధ్యక్షులు అన్నెపాక కోటేశ్వరరావు బీఆర్ఎస్ పార్టీ 20వ వార్డు ఇంచార్జ్ గంధం శ్రీను ఉపాధ్యక్షులు కుడుముల రవి మహిళా అధ్యక్షురాలు ముండ్లపాటి మాణిక్యం కుడుముల ప్రవీణ్ ఏర్పుల రాము నాగరాజు చింత కుమార్, పంది వేణు రాయల తరుణ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు విడుదల చేయాలి

### ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి గోపాలకృష్ణ

**పెబ్బేరు, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కారాలు చేయాలని శుక్రవారం పెబ్బేరు ఎంఈఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు అప్పులు తెచ్చి మరి విద్యార్థుల కడుపులు నింపుతున్నారని. కార్మికుల పెండింగ్ బిల్లులు మాత్రం ఎనిమిది నెలల నుంచి ఇవ్వడం లేదని ఆరోపించారు. పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని. గుడ్లకు మార్కెట్లో ఏడు రూపాయలు ధర పలుకుతుందని ప్రభుత్వ మాత్రం కార్మికులకు ఐదు రూపాయలు మాత్రమే అందజేస్తుందని తెలియజేశారు. ప్రభుత్వమే గుడ్లను ఉచితంగా సరఫరా చేయాలని, రాజకీయ వేధింపులు అక్రమ తొలగింపులు అరికట్టాలని. కార్మికులకు కనీస వేతన 26 వేలు ఇవ్వాలని. పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని. ప్రస్తుతం పని చేస్తున్న కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని వారికి పని భద్రత కల్పించి పర్మినెంట్ గా వారినే కొనసాగించాలని డిమాండ్ చేశారు. సంవత్సరానికి నాలుగు జతల కాటన్




చీరలు యూనిఫామ్ లుగా ఇవ్వాలని ప్రమాద బీమా 20 లక్షల ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంఈఓ జయరాములు కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు లక్ష్మి, పద్మ, గోవిందమ్మ, శ్రీదేవి, సరోజ, శేషమ్మ, అనురాధ, మహేశ్వరి, శారద, మన్నెమ్మ, మహిముదా భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.



గోల్నాక డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్య గౌడ్, ఆమె భర్త దూసరి శ్రీనివాస్ గౌడ్ ను శుక్రవారం నల్లకుంట పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్టుకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసనలకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. దీంతో అప్రమత్తమైన నల్లకుంట పోలీసులు ముందు జాగ్రత్త చర్యగా శుక్రవారం నల్లకుంటలోని కార్పొరేటర్ ఇంటికి వెళ్లి వారిని హౌస్ అరెస్టు చేశారు.

*-అంబర్ పేట్, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):*

## పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే జారె



**అశ్వారావుపేట, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆకస్మికంగా సందర్శించి పాఠశాల పరిసరాలు తరగతిగదులు వంటశాలను పరిశీలించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఉత్తమ ఫలితాలు రాబట్టేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తుర్కపల్లిలో అంబేద్కర్ కు ఘన నివాళులు



**ముస్తాబాద్, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం తుర్కపల్లి గ్రామంలో డా.బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు జోగెల్లి నాగరాజు ఆధ్వర్యంలో అయన విగ్రహనికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కలలు గన్న సమసమాజ రాజ్య స్థాపనకై మనమంతా ఆ మహనీయుడి ఆశయాలను నెరవేర్చేందుకు కృషి చేయాలని నాగరాజు పేర్కొన్నారు. వారి వర్ధంతి సందర్భంగా స్మరించుకుంటూ, పూలమాలలు వేసి ఘన నివాళులర్పించడం జరిగిందని సంఘం సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు దుర్గాప్రసాద్, ఎల్లం, ప్రభుదాస్, రంజిత్, లింగయ్య, లింగం, మధు, నర్సింగం, ఎల్లయ్య, ఎల్లం, రాములు, చిన్న బాలయ్య, బాలనర్సు, అంజయ్య, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో అంబేద్కర్ కు ఘనంగా నివాళులు



**జమ్మికుంట, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జమ్మికుంట పట్టణంలో మోత్కుల గూడెం చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిస్తూ భారత రాజ్యాంగ డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్గా భారత రాజ్యాంగం రచించి భారతదేశం కు దిక్సూచి చూపిన మహోన్నతమైన వ్యక్తి. జమ్మికుంట పురపాలక సంఘం చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, పురపాలక సంఘం కమిషనర్ జమ్మికుంట ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రవి, కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య ప్రభుత్వం రాజ్యాంగ దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ బ్లాక్ బి అధ్యక్షులు మొలుగూరి సదయ్య ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దేశిని కోటి, కాంగ్రెస్ పార్టీ యువజన జిల్లా కార్యదర్శి మొహమ్మద్ సజ్జు దొంగల భాస్కర్, పొన్నగంటి రవీందర్, గుల్లి జపాన్ మండల, ఎస్సీ సెల్ కాంగ్రెస్ అధ్యక్షులు రాచపల్లి రమేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సజ్జత్ మొహమ్మద్ దళిత సంఘాల నాయకులు మేక మల్ల రత్నం, పాండు తదితరులు దళిత నాయకులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ లో ఘనంగా శత చండి యాగం



**కరీంనగర్, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** చండీమాతను పూజించడం వలన సకల శుభాలు ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని అమ్మవారిని కొలిచిన వారికి తలచిన వారికి ఎన్నో రకాలుగా లాభాలు చేకూరుతాయని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల ప్రాంగణంలో చాలా శోభయమానంగా ఏర్పాటు చేసినటువంటి శ్రీ శతచండీ మహాయాగం ప్రారంభోత్సవం సందర్భంగా రుత్వికులతో కలిసి మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు శాస్త్రోత్తంగా వేదగోష మధ్య జ్యోతి ప్రజ్వలన చేసి యాగక్రతవును ప్రారంభించారు.

## అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు

### జిల్లా మహిళా అధ్యక్షురాలు రేగ కళ్యాణి



**తాడ్వాయి, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** ములుగు జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారతరత్న బాబా సాహెబ్ డా.బిఆర్ అంబేద్కర్ 68 వ, వర్ధంతిని నిర్వహించగా ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కళ్యాణి విచ్చేసి ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళ్యాణి మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశం లోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కులాలకు,మతాలకు అతీతంగా ప్రజలందరూ సుఖ జీవనం గడపాలని ఆశించి భావితరాలకు సమ సమాజాన్ని అందించాలనే ఆ కాంక్షతో రాజ్యాంగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా దళిత బహుజనుల అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడిన నిస్వార్ధ నాయకుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఆయన సేవలు మరువలేనివని కళ్యాణి కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు యూత్ నాయకులు, మహిళా నాయకురాళ్లు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

### స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**తాండూరు, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి వెల్లడించారు. మహిళలకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ సహకరిస్తుందని మహిళలకు ప్రభుత్వం తరపున భరోసా కల్పించారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి అధ్యక్షతన తాండూరు పట్టణంలోని ఎస్వీఆర్ గార్డెన్ లో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, చీఫ్ విప్ మహేందర్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళ సహకర పొదుపు సంఘం సభ్యులు ఏర్పాటు చేసిన స్టాల్స్ ప్రదర్శన తిలకించి మహిళలకు చెక్కులను పంపిణీ చేశారు. తెలంగాణ మహిళలు ఉద్యోగాలు, ఉపాధి ఆశించడం కాకుండా ఇతరులకు ఉపాధి కోసం అవకాశాలు కల్పించే విధంగా ఎదగాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పమని అన్నారు. మహిళలు అంటే కేవలం వంటింటికే పరిమితం కాకుండా స్వయం శక్తిగా ఎదగాలని ఆశాభవం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ పాఠశాల మరమ్మతుల పనులు మహిళ సంఘాలకు అప్పచెప్పడం జరిగిందని అన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని స్పష్టంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ స్వప్న పరిమళ్, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు మహిళ సంఘం సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ చిత్రపటానికి నేతల నివాళులు



**తూప్రాన్, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ బస్టాండ్ ఆవరణలో గల డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ బిఆర్ఎస్ నేతలు. రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రపంచ మేధావి అణగారిన వర్గాలకు సామూహిక స్థానాన్ని అందించిన విధానానికి ఈ సందర్భంగా ఆయనకు నివాళులర్పిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. నేడు దళిత వర్గాలే కాక బిసి మైనారిటీ వివిధ వర్గాలకు అన్ని హక్కులను కల్పిస్తూ సముచిత స్థానాన్ని అందించిన గొప్ప వక్త బిఆర్ అంబేద్కర్ అని నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మామిళ్ళ కృష్ణ ఎస్ఐ.శివానందం లు ఆయనను కొనియాడారు. ఈ వర్ధంతిలో వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్, కౌన్సిలర్ శ్రీశైలం గౌడ్, అంబేద్కర్ సీనియర్ నేతలు మామిడి వెంకటేష్, బైరం సత్యలింగం, మన్నె శ్రీనివాస్, యువజన సంఘం అధ్యక్షులు పశుల నర్సింలు, ప్రధాన కార్యదర్శి గజ్జల కృష్ణ, సామల అశోక్, సర్గల నరసింహులు, పర్స పోచందర్, పలువురు సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు.

## రేపు కెసిఆర్ తో ఎమ్మెల్యేల సమావేశం



**హైదరాబాద్, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** మాజీ సీఎం కేసీఆర్ అధ్యక్షతన ఈ నెల 8న కీలక సమావేశం నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ ప్రకటించింది. ఆరోజు మధ్యాహ్నం ఒంటిగంట నుంచి ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో తమ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సంయుక్త సమావేశం జరగనున్నట్లు కేటీఆర్ తెలిపారు. రాష్ట్రంలో తాజా పరిస్థితులు, అసెంబ్లీ, మండలి సమావేశాల కార్యాచరణపై చర్చించనున్నట్లు సమాచారం.

# తేటూరు నాగారంలో అంబేద్కర్ కు ఘన నివాళులు



**ఏటూరు నాగారం, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డా.బిఆర్ అంబేద్కర్ 68 వ, వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు, నాయకులు ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ భీంరావ్ రాంజీ అంబేద్కర్ డా.బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త అని కొనియాడారు. అంబేద్కర్ అంటరానితనంకుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడని,స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పిఅని, అంబేద్కర్ కొలంబియా విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి.లండన్ విశ్వవిద్యాలయం నుండి డి.ఎస్.సి (డాక్టరేట్) పట్టాలను పొంది చాలా అరుదైన గౌరవాన్ని సంపాదించాడని, అంతే కాకుండా న్యాయ, సామాజిక, ఆర్థిక శాస్త్రాలలో పరిశోధనలు చేశాడు. మొదట్లో న్యాయవాదిగా, అధ్యాపకుడిగా, ఆర్థికవేత్తగా పని చేసిన ఆయన భారతదేశ స్వాతంత్ర్యం, పత్రికల ప్రచురణ, దళితుల సామాజిక రాజకీయ హక్కులు, భారతదేశ రాజ్యాంగ వ్యవస్థాపన కోసం కృషి చేశాడని, 1990లో భారత ప్రభుత్వం అత్యున్నత పౌర పురస్కారం భారత రత్న ను అంబేద్కర్ మరణాంతరం ప్రకటించిందని రఘు అన్నారు. కాగా భారతదేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిన నాయకుడని ఇంతటి మహనీయుడికి ఇవే మా ఘన నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి లాలయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మన్ బాలరాజు, జిల్లా ఎస్సి సెల్ కార్యదర్శి కొండగొర్ల పోషయ్య, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వి.నరసింహారావు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్న ఎల్లయ్య,మండల ఎస్సి సెల్ అధ్యక్షులు కర్నె సత్యం, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డొంగిరి మధుబాబు, గోపాల్, ఎల్లయ్య తదితర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్జీకేలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



**కీసర, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** భారతదేశంలో బడుగు బలహీన వర్గాలకు సమాన హక్కులు కల్పించిన ఈ తరం మహనీయుడు సామాన్యులకు నిత్యం చిరస్మరణీయుడు ప్రపంచ మేధావి, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. దమ్మాయిగూడ పురపాలక సంఘం పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలోని మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా చైతన్య భూమి ఆవరణలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ ప్రదాత, న్యాయ కోవిదుడు,రాజనీతిజ్ఞుడు,సామాజిక న్యాయం కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు, భారతరత్న డా.బీఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తూ ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. తన గుండె ధైర్యంతో, బుద్ధి బలంతో, తనకు ఎన్ని కష్టాలు ఇబ్బందులు ఎదురైనా, తన ఆలోచన తన బలంగా, ఎదురు తిరిగి, ఉద్యమం చేశారన్నారు. ప్రజల కోసం,బాబా సాహెబ్ అంబేద్కర్ భారతదేశంలో ప్రజలందరూ, స్వేచ్ఛగా జీవించాలని, సమానమైన హక్కులు కలిగి ఉండాలని, రాజ్యాంగాన్ని రాసానన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో, యువకులు చైతన్య అవుతూ మంచి మార్గంలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, సలహాదారులు యాట రాజు, ప్రధాన కార్యదర్శి సానాది సాయిబాబ, కార్యనిర్వాహక అధ్యక్షుడు నాగరాజు, ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరావు, ఆర్గనైజర్ సెక్రటరీ రాధాకృష్ణ, సంఘ సభ్యులు బి.శ్రీనివాస్, కోలాటి రాజు, బి.ఎస్‌రావు, అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను సాధిద్దాం



### అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలో కొవ్వొత్తుల ర్యాలీ

**కోదాడ, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా కోదాడలో గల రంగా థియేటర్ చౌరస్తా నుండి మున్సిపాలిటీ ఆఫీస్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది.తెలంగాణ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ ఎం శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సామాజిక కార్యకర్త పొడుగు హుస్సేన్, మొలుగూరి నాగరాజు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆర్థిక రాజకీయ సామాజిక అభివృద్ధి జరిగినప్పుడే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కలలు సహకారమైనట్లు అని అభిప్రాయపడ్డారు. భారత రాజ్యాంగాన్ని కాపాడటంలో ప్రతి ఒక్కరూ తన వంతు బాధ్యతగా తీసుకొని బడుగు బలహీన వర్గాల ప్రజలకు రాజ్యాంగం పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. ఈ ర్యాలీలో బీసీ సంఘాలు,దళిత సంఘాలు, ప్రజాసంఘాలు,యువజన సంఘాలు, కోదాడ సామాజిక నాయకులు పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి రాయబారపు కుటుంబరావు, ఎంఆర్పిఎస్ నాయకులు రాజు మాదిగ,పిడమర్తి దశరథ, కాంపాటి వీరస్వామి, డిఎస్పి నియోజకవర్గ అధ్యక్షులు, సామాజిక కార్యకర్త వేమూరి సత్యనారాయణ, బిజెపి నాయకులు ఓరుగంటి కిట్టు,తమలపాకుల లక్ష్మీనారాయణ ఎమ్మెస్ఎఫ్ నాయకులు పండిటి నవీన్,తోట కమలాకర్, సూరేపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు పిల్లలపై.. ప్రభావం చూపుతున్న రక్తహీనత

### లోక్ సభలో కేంద్రాన్ని నిలదీసిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి



**ఖమ్మం, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** దేశంలో మహిళలు పిల్లలపై రక్తహీనత తీవ్ర ప్రభావం చూపుతోందని, ఈ కేసులు ఎక్కువగా ఉన్నాయని కేంద్ర ప్రభుత్వానికి తెలియదా అని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ప్రశ్నించారు. దీని నివారణకు చేపట్టిన పథకాలు, కార్యక్రమాలతో వచ్చిన మార్పు వివరాలు ఏమిటని అడిగారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల సందర్భంగా ఈ మేరకు శుక్రవారం లోక్ సభలో లిఖిత పూర్వక ప్రశ్నలో కోరారు. దీనికి కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖల సహాయ మంత్రి అనుప్రియా పటేల్ సమాధానమిచ్చారు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (2019-21) ప్రకారం.. దేశంలోని 15-49 సంవత్సరాల వయస్సు గల స్త్రీలలో రక్తహీనత 57 శాతం, 6-59 నెలల వయస్సు గల పిల్లల్లో 67.1 శాతంగా ఉందని తెలిపారు. నివారణ కోసం కేంద్ర ప్రభుత్వం అనేమియా ముక్త్ భారత్ (ఏఎంబీ)అనే కార్యక్రమాన్ని 6-6 వ్యూహంతో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. బాలలకు సంబంధించి 6-59 నెలలు, 5-9 సంవత్సరాలు, కౌమారదశలో 10-19 ఏళ్ళు, మహిళలు 15- 49 సంవత్సరాలు లోపు వారు, గర్భిణులు, బాలింతలకు ఆరు దశల్లో రోగనిరోధక ఇనుము, ఫోలిక్ యాసిడ్ సప్లిమెంటేషన్ (ఐఎఫ్ఏ) సిరప్ ఇస్తున్నట్లు తెలిపారు. గర్భిణులు, బాలింతలకు రెండో త్రైమాసికంలో, జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు అందజేస్తున్నామన్నారు. ఏడాది పొడవునా డిజిటల్ ఇన్వాసివ్ హిమోగ్లోబిన్ మీటర్ తో గర్భిణులు, మహిళల్లో రక్తహీనతను పరీక్షిస్తున్నట్లు కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డికి తన జవాబులో వివరించారు. అంగన్‌వాడీ సెంటర్లు,పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం ద్వారా పౌష్టికాహారం అందేల చూస్తున్నామని తెలిపారు. అలాగే జాతీయ, ప్రాంతీయ, రాష్ట్ర స్థాయి సమీక్షా సమావేశాలతో రక్తహీనత ముక్త్ భారత్ అమలును అంచనా వేయిస్తున్నట్లు తెలిపారు. ఇంకా ఏఎన్ఎంలు, సీహెచ్ఓలు,ఆశ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో రక్తహీనత నివారణ కోసం సమష్టిగా కృషి చేస్తున్నట్లు వివరించారు.

# రేపు పోటు ప్రసాద్ సంస్మరణ సభ



**ఖమ్మం, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా కార్యదర్శి పలు విద్యార్థి,యువజన,కార్మిక ఉద్యమాలకు నాయకత్వం వహించి ఆకస్మిక మరణం పొందిన పోటు ప్రసాద్ సంస్మరణ సభ ఈనెల 8న ఆదివారం జరుగుతుందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ నేడొక ప్రకటనలో తెలిపారు. రోటరీనగర్ లోని పాత మమత మెడికల్ కళాశాల (ఎస్ఆర్ కళాశాల)లోని పువ్వాడ ఆడిటోరియంలో ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని సురేష్ తెలిపారు. ఈ సంస్మరణ సభలో ఏఐటియుసి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఏఐఎస్ఎఫ్ మాజీ నేత అమర్ జిత్ కౌర్ ముఖ్య అతిథిగా పాల్గొంటున్నారని ఆయన తెలిపారు. ఈ సంస్మరణ సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం,సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, సిపిఐ జాతీయ నాయకులు కె.రామకృష్ణ (ఏపి సిపిఐ కార్యదర్శి),చాడ వెంకటరెడ్డి, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాస్లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు లు పాల్గొంటారన్నారు. ఈ సంస్మరణ సభలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, ఎమ్మెల్సీ తాతా మధు,సిపిఐ (ఎంఎల్)రాష్ట్ర కార్యదర్శి సాధినేని వెంకటేశ్వరరావు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, భద్రాద్రి కొత్తగూడెంజిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు వాసిరెడ్డి రామనాథం,సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్య, వివిధ పార్టీల నాయకులు రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొంటారని సురేష్ తెలిపారు.

## ఆర్టీసీ చార్జీలలో 10 శాతం తగ్గింపు



**రామచంద్రాపురం, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** బిహెచ్ఇయెల్ డిపోఏసీ బస్సు ప్రయాణికులకు శుభవార్త తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ రాజధాని, లహరి స్లీపర్ సీటర్, లహరి స్లీపర్ ఎ.సి బస్సులలో డిసెంబర్ ఒకటవ తేదీ నుండి, 31 డిసెంబర్ వరకు10 శాతం డిస్కౌంట్ తో నడపబడుతున్నవి కావున ప్రయాణికులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ డిపో మేనేజర్ విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా డాక్టర్ అంబేద్కర్ వర్ధంతి



**వలిగొండ, డిసెంబరు 6 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం వలిగొండ మండల కేంద్రంలో తొర్రూర్ రోడ్డు వద్ద గల అంబేద్కర్ విగ్రహం మలిదశ ఉద్యమకారుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మలిదశ ఉద్యమకారుడు సంఘీశెట్టి క్రిస్టఫర్ మాట్లాడుతూ ఆనాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన విధంగానే ఈనాడు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించామన్నారు. అంబేద్కర్ లేనిదే తెలంగాణ రాష్ట్రం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మంటి రమేష్, రాపోలు కుమార్, మంటి లింగయ్య. జోగు యాదయ్య, నకిరేకంటి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కు కాంగ్రెస్ నాయకుల నివాళులు



**మల్కాజిగిరి, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆనంద్ చౌరస్తాలో మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మహనీయుడి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ నాయకులు బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, సతీష్ కుమార్, బీకే శ్రీనివాస్, గుండ నిరంజన్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జీడి చరణ్ జిత్ గౌడ్, ఎస్ ఆర్ ప్రసాద్,జీవన్ రెడ్డి,బాబు, సత్యనారాయణ రాందాస్ సంతోష్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షులు సంపత్ గౌడ్, వినోద్ యాదవ్, వైనాలా ప్రవీణ్,ఉమేష్ సింగ్,సయ్యద్ మబ్బు,ఫరీద్, ఫారూఖ్,ఎమ్ డి అలి,ప్రభ,రోజా రమణి, శారదా,కన్నా,కుమార్,సురేష్ సింగ్, నాగరాజు రామచందర్ చెన్నారెడ్డి, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు ఎల్లవేళలా అండగా ఉంటాను

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** క్రీడాకారులకు ఎల్లవేళలా అండగా ఉంటానని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం వేములవాడ పట్టణంలోని ఎస్ ఆర్ ఆర్ గ్రాండ్ హోటల్ లో నిర్వహించిన రాజన్న సిరిసిల్ల జిల్లా కబడ్డీ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రభుత్వ విప్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వాన్ని తోడ్పాటు అందిస్తున్నాయని పేర్కొన్నారు. వేములవాడ పట్టణ పరిధిలో క్రీడాకారుల కోసం త్వరలోనే ఇండోర్ స్టేడియంతో పాటు మరో క్రీడ మైదానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. మన ప్రాంతంలో కబడ్డీ అంటే మొదటగా నూకలమర్రి సనుగుల గ్రామాలు వాలీబాల్ అంటే రుద్రంగి గుర్తొస్తుందని తెలిపారు. త్వరలోనే మన ప్రాంతంలో కబడ్డీ వాలీబాల్ రాష్ట్ర స్థాయి పోటీలను నిర్వహించేందుకు కృషి చేస్తానని అన్నారు. రాజకీయాలకతీతంగా పార్టీలకతీతంగా రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలోని అన్ని వర్గాలను కలుపుకుంటూ రాజన్న సిరిసిల్ల జిల్లా కబడ్డీ అసోసియేషన్ ద్వారా మెరుగైన పాటల పోటీలు నిర్వహించేందుకు కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీట వేస్తుందని అన్నారు. యువకుల కోసం అనేక గ్రామాల్లో ఓపెన్ జిమ్లను ఇచ్చినట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన రాజన్న సిరిసిల్ల జిల్లా క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర అబ్సర్వర్ మల్లేష్ గౌడ్ ,ఒలంపిక్ అసోసియేషన్ అబ్సర్వర్ చిట్నేని సంపత్ రావు, ఎన్నికల అధికారి ఎన్.లక్ష్మినారాయణ, కబడ్డీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి సింగారపు తిరుపతి, ఉపాధ్యక్షులు బొడ్డు రాములు, ఆర్గనైసింగ్ సెక్రెటరీ ముస్కు మల్లారెడ్డి, జాయింట్ సెక్రెటరీ ముస్తఫా, సీనియర్ కబడ్డీ కోచ్ లు మల్లయ్య, లక్ష్మినారాయణ, బొడ్డు నారాయణలు వివిధ మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యా వైజ్ఞానిక ప్రదర్శన

### ప్రభుత్వ విప్, శాసనసభ్యులు ఆది శ్రీనివాస్




**వేములవాడ, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠాశాలలో శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఇన్స్పైర్ అండ్ విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన విద్యా వైజ్ఞానిక అవిష్కృతులను ఆసక్తిగా వీక్షించి,అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత కొద్ది కాలంగా మన ప్రాంతం నుండి విద్యార్థులు విద్యా, శాస్త్ర, సాంకేతిక, విజ్ఞాన పరంగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరుస్తూ పేరు ప్రఖ్యాతలు తెస్తున్నారని కొనియాడారు. ఉపాధ్యాయులు పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసే బాధ్యతను తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతకు సైన్స్ విద్య దోహదం చేస్తుందని, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే మ్యూజియం అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## సిపిఎం ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి



**వేములవాడ, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)( సిపిఐఎం) వేములవాడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో వేములవాడలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన ఆశయా సాధనకు పాటుపడాలని అన్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ముక్తికాంత అశోక్ సిఐటియు జిల్లా కమిటీ సభ్యులకు గుర్రం అశోక్ లు మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణ దార్శనికుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని, వివక్షకు వ్యతిరేకంగా తన జీవితకాలం పోరాడిన యోధుడు అంబేద్కరని, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా దేశానికి వారందించిన సేవలను గుర్తు చేశారు, దేశ స్వాతంత్ర్య అనంతరం ప్రపంచానికే ఆదర్శవంతమైన స్వయంపాలన కోసం రాజ్యాంగాన్ని అందించారని తెలిపారు. ఆర్థిక సామాజిక రాజకీయ సాంస్కృతిక తదితర రంగాల్లో అణగారిన వర్గాలకు సమాన వాటా సమన్యాయం దక్కేలా రాజ్యాంగాన్ని పొందుపరచడంలో బాబాసాహెబ్ అంబేద్కర్ కృషియే అని కొనియాడారు. ఆయన స్ఫూర్తిని కొనసాగిస్తూ అన్ని రంగాల్లో వివక్ష లేని సమ సమాజ నిర్మాణానికి అవసరమైన కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లారపు ప్రశాంత్ నాయకులు సాయి భరత్, శివ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకలిగా ఉన్నవారి కడుపు నింపుదాం

### అన్నపూర్ణ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో 166వ రోజు అన్నదానం



**వేములవాడ, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయ ఆవరణలో నిత్యం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా 166వ రోజు సందర్భంగా శాశ్వత దాతలు నాగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు(భాను ఏజెన్సీస్)వారి మరియు సంవత్సర దాతలు తోట లక్ష్మి, పబ్బ విశాల పూర్ణిమ పవన్ దంపతులు, కొండ కనుకయ్య కళావతి దంపతులు, మల్కపురం ప్రశాంత్ మమత దంపతులు, గంగపురం భరద్వాజ్(సూరజ్ టైలర్), కూరగాయల శాన్స్వాయ్ మౌర్య, సహకారాలతో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ పార్కింగ్ స్థలంలో 35మంది అన్నర్థులకు పేదలకు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవ సంస్థ సభ్యులు ఎద్దండి రాజు అన్నారు, అనంతరం వారు మాట్లాడుతూ ట్రస్ట్ తరుపున నిర్వహిస్తున్న సేవ కార్యక్రమాలకు మీ వంతు సహాయ సహకారాలు అందించాలనుకునేవారు ట్రస్టు ను సంప్రదించాల్సిందిగా కోరారు. ఇట్టి సేవ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఎద్దండి రాజు, తోట రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# స్వీయ రక్షణకు కరాటే అవసరం.. మంత్రి కొండా సురేఖ



**వరంగల్, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** ప్రస్తుత సమాజంలో స్వీయ రక్షణ కోసం బాల బాలికలకు కరాటే విద్య అవసరమని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శుక్రవారం ఖిలా వరంగల్ కోట లోని ఆరెల్లి బుచ్చయ్య ప్రభుత్వ పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో రాణీ లక్ష్మీబాయి ఆత్మరక్ష ప్రశిక్షన్ ద్వారా బాలికల కోసం ఏర్పాటుచేసిన స్వీయ రక్షణ శిక్షణ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి మంత్రి కొండ సురేఖ ప్రారంభించారు. సభ ప్రారంభానికి ముందు ఆరేళ్ల బుచ్చయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల కృష్ణ కాలనీ ఎన్.సి.సి కెడెట్లు మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చట్టాలు ఎన్ని తెస్తున్న, షీటీంలను నియమిస్తున్న బాలికలు, యువతులు, మహిళలపై దాడులు ఆగడం లేదని, ఇలాంటి పరిస్థితుల నుంచి బాలికలు తమను తాము రక్షించుకునేందుకు మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలు సభ్య సమాజాన్ని తలదించుకునేలా చేస్తున్నాయని, బాలికల్లో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు, విపత్కర పరిస్థితుల్లో రక్షించుకోవడానికి కరాటే శిక్షణ ఎంతగానో దోహదపడుతుందన్నారు. బాలికలకు విద్యార్థి దశ నుండే ఆత్మరక్షణ విద్యలు నేర్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బాలికలకు కరాటే శిక్షణ ఇచ్చేందుకు జిల్లా కలెక్టర్ కార్యాచరణ రూపొందిస్తున్నారని మంత్రి తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ కు దీటుగా నాణ్యమైన విద్య అందించేలా చర్యలు తీసుకుంటున్నామని, అందులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులందరికి ఒకే చోట నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 20 నుండి 25 ఎకరాల విశాలమైన స్థలంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లను ఏర్పాటు చేస్తున్నట్లు, వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఈ పాఠశాలను ఏర్పాటు చేయుటకు ఇటీవల శంకుస్థాపక చేశామన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్కూల్ ప్రారంభం రోజునే రెండు జతల యూనిఫామ్ లు, టెక్స్ట్, నోట్ బుక్ లను అందించటంతోపాటు అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు.ప్రభుత్వం బాలికల విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ కావలసిన సౌకర్యాలు కల్పిస్తున్నదని మంత్రి తెలిపారు. బాలికలు ఇష్టపడి చదివి భావి భారత పౌరులుగా ఎదగాలన్నారు. మహిళల ప్రాతినిధ్యం పెరుగుతున్న నేపథ్యంలో బాలికలను ఉన్నత విద్యలు చదివించాలని తల్లిదండ్రులను కోరారు. కౌమార దశలో ఉన్న బాలికలకు జీవిత నైపుణ్య విద్య, ఆరోగ్య సమస్యల పరిష్కారానికి స్నేహ క్లబ్ లు తోడ్పాటు అందిస్తాయని మంత్రి అన్నారు. తెలంగాణ ప్రజా పాలన ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న పాలన విజయోత్సవాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రాథమిక, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో గెలుపొందిన విజేతలకు మంత్రి కొండా సురేఖ, కలెక్టర్ డాక్టర్ సత్య శారద చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. వారి ప్రసంగాల ద్వారా విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం నింపేలా ప్రోత్సహించారు. అంతకుముందు స్వీయ రక్షణ కోసం బాలికలు మార్షల్ ఆర్ట్స్ లో ని పంచులు కిక్ లను ఉపయోగించి ప్రదర్శించిన తీరు ఆకట్టుకుంది. ఈ సందర్భంగా రాష్ట్ర, జాతీయ స్థాయిలలో కరాటే కాంపిటీషన్లో గెలుపొందిన వారిని మంత్రి, కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, స్థానిక కార్పొరేటర్ ఉమా దామోదర్, జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, డి ఆర్ డి ఓ కౌసల్యాదేవి, ఖిలా వరంగల్ ఎంఈఓ ప్రసాద్, ఎన్ సి సి అధికారులు ఫస్ట్ ఆఫీసర్ సందీప్ కుమార్, థర్డ్ ఆఫీసర్ చింతం నాగరాజు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు భాస్కర్, అధికారులు, ఎన్ సి సి కెడెట్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ రాష్ట్ర దొంగ అరెస్టు

### రూ.8.68 లక్షల చోరీ సొత్తు స్వాధీనం

### దొంగను పట్టుకున్న ఎస్ఐ సంధ్యకు రివార్డు




**మధిర, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** తెలంగాణ-ఆంధ్ర ప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల్లో 9 చోరీలకు పాల్పడిన అంతర్రాష్ట్ర దొంగఐన బండి గోపిని శుక్రవారం మధిర పోలీసులు అరెస్టు చేసి అతని వద్ద నుండి ఎనిమిది లక్షల 68 వేల రూపాయలు విలువచేసే చోరీ సొత్తును స్వాధీనం చేసుకొని రిమాండ్ కు పంపినట్లు వైరా ఏసిపి రెహమాన్ తెలిపారు. ఈ మేరకు పట్టుబడిన దొంగ వివరాలను వైరా ఏసిపి రెహమాన్ మధిర సర్కిల్ ఇన్స్పెక్టర్ మధుతో కలిసి మీడియాకు వివరాలను వెల్లడించారు. ఏసిపి రెహమాన్ మాట్లాడుతూ మధిరలో పట్టపగలు ఇటీవల వరసగా దొంగతనాలు జరుగుతున్న క్రమంలో శుక్రవారం ఆత్కూరు రింగ్ రోడ్డు వద్ద మధిర అదనపు ఎస్ఐ చంద్రశేఖర్ వాహనాలు తనిఖీ చేస్తుండగా, కారులో వస్తున్న ఒక్క వ్యక్తి పోలీసు వాహనం చూసి పారిపోవుటకు ప్రయత్నించగా, ఎస్ఐతో పాటు పోలీస్ సిబ్బంది అట్టి వ్యక్తిని పట్టుకొని విచారించగా, అంతర్ రాష్ట్ర దొంగగా తెలిసింది. ఖమ్మం జిల్లా మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామానికి చెందిన బండి గోపి కారు డ్రైవర్ గా పనిచేస్తూ, ఆన్ లైన్ జూదానికి అలవాటు పడి డబ్బులు కోసం దొంగతనాలకు పాల్పడినట్లు ఏసీపీ తెలిపారు. మధిర పట్టణంలో సుందరయ్య నగర్ లో, లడక బజారులో, మడుపల్లి, ఆత్కూర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి, గంపలగూడెం గ్రామాల్లో మొత్తం తొమ్మిది చోట్ల దొంగతనాలు చేసినట్లు బండి గోపి ఒప్పుకున్నారని ఆయన తెలిపారు. గోపి వద్ద నుండి 150 గ్రాముల బంగారం,200 గ్రాముల వెండి, రూ1.50 లక్షల రూపాయల నగదు, సీసీటీవీల డివిఆర్,రెండు కెమెరాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీటి విలువ సుమారు రూ. 8.68 లక్షలు ఉంటుందన్నారు. అతి తక్కువ సమయంలోనే మధిర సీఐ మధు పర్యవేక్షణలో మధిర పట్టణ ఎస్ఐ సంధ్య ఆధ్వర్యంలో చాకచక్యంగా వ్యవహరించి దొంగను అరెస్టు చేసినందుకు రివార్డు అందించినట్లు ఆయన తెలిపారు. దొంగను పట్టుకోవడంలో సహకరించిన అదనపు ఎస్ఐ చంద్రశేఖర్, ఏఎస్ఐ లచ్చు, సర్కిల్ కార్యాలయం కానిస్టేబుళ్లు సుమన్, జనార్ధన్, టౌన్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ సైసులు, కృష్ణయ్య, హోంగార్డు రవికి సైతం రివార్డులు అందించినట్లు ఆయన తెలిపారు. సమావేశంలో ఎస్ఐలు సంధ్య, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## ఆరోగ్య పరిరక్షణపై గీతంలో అంతర్జాతీయ సదస్సు

- డిసెంబర్ 6 నుంచి పేర్ల నమోదు లిజనవరి ఒకటి లోగా పత్రాల సమర్పణకు గడువు

**పటాన్ చెరు, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ, హైదరాబాద్ మరో అంతర్జాతీయ సదస్సు నిర్వహణకు సమాయత్తమవుతోంది. 'ఫార్మాస్యూటికల్, హెల్త్ సైన్సెస్ లో సమీకృత పోకడలు' అనే అంశంపై ఫిబ్రవరి 12 నుంచి 14వ తేదీ వరకు, మూడు రోజుల అంతర్జాతీయ సదస్సును నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని సదస్సు నిర్వాహకులు డాక్టర్ ప్రతీక్ పాఠక్, డాక్టర్ ఆశిష్ ఆర్ ద్వివేది శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. విశ్వవ్యాప్తంగా ఉన్న ప్రముఖ సంస్థల నుంచి విద్యావేత్తలు, శాస్త్రవేత్తలు, పరిశోధకులను ఒకచోట చేర్చి, ఫార్మాస్యూటికల్, కెమికల్, బయోలాజికల్, హెల్త్ సైన్సెస్ లలో సమగ్ర పరిశోధనా పోకడల తాజా పురోగతులపై చర్చించనున్నట్టు తెలియజేశారు. ఆయా ప్రముఖుల వినూత్న ఆలోచనలను ఇతరులతో పంచుకోవడానికి ఒక వేదికను రూపొందించడం లక్ష్యంగా ఈ సదస్సును నిర్వహిస్తున్నామని చెప్పారు. సహజ, ఆరోగ్య శాస్త్రాలలో సమకాలీన పురోగతులు, సవాళ్లపై అమూల్యమైన అవగాహనను కల్పించడమే గాక, ఈ సదస్సులో ప్లీనరీ సెషన్ లు, కీలక ప్రసంగాలు, విశిష్ట నిపుణులతో చర్చలు ఉంటాయన్నారు. ప్రముఖ అంతర్జాతీయ వక్తలు అమెరికా (కాలిఫోర్నియా)లోని చాప్ మన్ విశ్వవిద్యాలయం ఫార్మసీ ప్రొఫెసర్ కీకావన్ పరంగ్, శ్రీలంకలోని వయాంబ విశ్వవిద్యాలయం ఆచార్యుడు డాక్టర్ ఎస్. జీవతయాపరన్, సింగపూర్ లోని నాన్యాంగ్ సాంకేతిక విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ గావో యోంగ్గుయ్, మలేషియాలోని అంతర్జాతీయ వైద్య విశ్వవిద్యాలయం ఆచార్యుడు డాక్టర్ త్యాగరాజన్ మాధేశ్వరన్, అమెరికాలోని సైటోమ్ఎక్స్ థెరప్యూటిక్స్ కు చెందిన డాక్టర్ రాఘవ శ్రీరామనేని, క్రోయేషియాలోని రూడర్ బోస్కావిక్ ఇన్ స్టిట్యూట్, ఇన్ఫర్మేషన్ అండ్ కంప్యూటింగ్ సెంటర్ కు చెందిన డాక్టర్ జురికా నోవాక్, దక్షిణ కొరియా చుంగ్ ఆంగ్ విశ్వవిద్యాలయం ఆచార్యుడు డాక్టర్ గంగరాజు గెడ్డ తదితరులు పాల్గొని, తమ నైపుణ్యాలను సదస్సులో పంచుకుంటారని వివరించారు. యువ శాస్త్రవేత్తలు తమ పరిశోనలను ప్రదర్శించడానికి, గుర్తింపు పొందేందుకు, ఉత్తమ పోస్టర్, బెస్ట్ ఓరల్ ప్రెజెంటేషన్, యంగ్ సైంటిస్ట్ అవార్డులతో సహా ప్రతిష్ఠాత్మక అవార్డుల కోసం పోటీపడేందుకు కూడా ఈ సమావేశం ఒక అద్భుత అవకాశంగా నిర్వాహకులు పేర్కొన్నారు. ఫార్మాస్యూటికల్, హెల్త్ సైన్సెస్ లో సమగ్ర ధోరణులపై పరిశోధన పత్రాలను ఆహ్వానిస్తున్నామని, ఎంపిక చేసిన పత్రాలను స్కోపస్-ఇండెక్స్డ్ జర్నల్ తో పాటు కాన్ఫరెన్స్ అబ్ స్ట్రాక్ట్ బుక్ లెట్ లో ప్రచురిస్తామని వారు తెలిపారు. ఈ సదస్సులో పాల్గొనాలనే ఆసక్తి వున్నవారు డిసెంబర్ 6వ తేదీ నుంచి తమ పేర్లు నమోదు చేసుకుని, జనవరి 1, 2025లోగా అమూర్త పత్రాలను సమర్పించవచ్చున్నారు. అవసరమైన వారికి రోజువారీ అద్దె ప్రాతిపదికన వసతి సౌకర్యం కల్పిస్తామని తెలిపారు.

# ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుంది

- ముఖ్యమంత్రి రేవంత్ చిత్రపటానికి పాలాభిషేకం
- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్



**వెల్దుర్తి, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** సంబంద వర్గాల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డిలు అన్నారు. మెదక్ జిల్లా మండల కేంద్రమైన వెల్దుర్తిలో శుక్రవారం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ కార్యక్రమాన్ని మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం మండల కేంద్రంలో భారీర్యాలీని ర్వహించారు. ప్రజాపాలనఏడాదిగడుస్తున్న సందర్భంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం స్థానిక ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా అన్ని వర్గాలను మోసం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా పాలన నిర్వహిస్తున్న కాంగ్రెస్ పై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. పార్టీ ఫిరాయింపులకు మొదటిగా ప్రోత్సహించింది బీఆర్ఎస్ ప్రభుత్వమని, మంత్రి పదవులు అనుభవించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పార్టీకి వెన్నుపోటు పొడిచి బీఆర్ఎస్ పార్టీలో చేరారని, నేడు పార్టీ ఫిరాయింపులపై కాంగ్రెస్ పార్టీని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీ పథకాలు అమలు చేస్తూ నిరుపేదలకు ప్రభుత్వము అండగా నిలుస్తుందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కార్యకర్తలు కష్టపడిపనిచేసిపార్టీతరపున నిలబడే అభ్యర్థులను గెలిపించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేందర్ రెడ్డి, సుధాకర్ గౌడ్, కిష్టాగౌడ్, శేఖగౌడ్, మాసాయిపేట మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు నరసింహారెడ్డి, ఆముద ఆంజనేయులు, మల్లేశం చారి, శ్రీకాంత్ రెడ్డి, గోపి నాయక్, వేణుగోపాల్ రెడ్డి, ముక్తా బాయ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# పోలీసులకు చిక్కిన బ్యాంక్ దొంగల ముఠా






**వరంగల్, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** గత నెల 18వ తేది అర్ధరాత్రి రాయపర్తి మండల కేంద్రంలోని ఎస్.బి.ఐ బ్యాంక్‌లో దోపిడికీ పాల్పడిన ఉత్తరప్రదేశ్, మహరాష్ట్రకు చెందిన ఏడుగురు సభ్యుల ముఠాలోని ముగ్గురు దొంగలను వరంగల్ పోలీసులు అరెస్టు చేయగా, ప్రధాన నిందితుడితో సహా మరో నలుగురు నిందితులు ప్రస్తుతం పరారీలో వున్నారు. పోలీసులకు పట్టుబడిన నిందితుల నుండి పోలీసులు సుమారు ఒక కోటి ఎనబై లక్షల నాలగువేల రూపాయల విలువ గల రెండు 2కిలోల 520 గ్రాముల బంగారు అభరణాలు, ఒక కారు, పదివేల రూపాయల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ వివరాలను వెల్లడిస్తూ ప్రస్తుతం పోలీసులు అరెస్టు చేసిన ముగ్గురు నిందితులతో పాటు, పరారీలో మరో నలుగురు నిందితులు ఏడుగురు సభ్యులు ముఠా ఏర్పాడ్డారు. పరారీలో వున్న ప్రధాన నిందితుడు మహమ్మద్ నవాబ్ హసన్ కొద్ది రోజుల కిందిత ఉత్తరప్రదేశ్ నుండి వచ్చి రాష్ట్రంలో మారుమూల ప్రాంతాల్లో వుందే బ్యాంక్‌లు, బ్యాంక్ భద్రత ఏర్పాట్లపై రెక్కీ నిర్వహించాడు. అనంతరం నిందితుడు ఉత్తర ప్రదేశ్, మహరాష్ట్రలకు చెందిన మిగితా నిందితుల కలిసి హైదరాబాద్‌కు చేరుకున్నారు. వ్యాపారం ముసుగులో ఒక ఇంటిని అద్దెకు తీసుకున్నారు. ఈ ముఠా ముందుగా గుగూల్ ద్వారా మారుమూల ప్రాంతాల్లోని బ్యాంకుల సమాచారాన్ని సేకరించడం జరిగింది. సేకరించిన సమచారంలో నిందితులు వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో ఎస్.బి.ఐ బ్యాంక్ చోరీ అనువైనదిగా గుర్తించి ఈ బ్యాంక్‌లో చోరీ చేసేందుకు ఈ ముఠా సిద్దపడ్డారు. ఈ చోరీలో భాగంగా నవంబర్ 18తేది అర్ధరాత్రి తెలవారితే 19 తారీకున నిందితులు హైదరాబాద్ నుండి నిందితుల్లో ఒకడ్కైన హిమాష్ను డ్రైవింగ్ చేస్తున్న ఒక కారులో రాయపర్తి గ్రామ శివారు ప్రాంతాని చేరుకున్నారు. అనంతరం కారును తిరిగి తెల్లవారు జామున నాలుగు గంటలకు రమ్మని కారుని వెనక్కి తిప్పి పంపారు. అనంతరం మిగితా అరుగురు నిందితులో పంట పోలాల ద్వారా నిందితులు రాయపర్తి కేంద్రంలోని ఎస్.బి.ఐ బ్యాంక్ దక్షిణ భాగానికి రాత్రి 11 గంటలకు చేరుకోని అక్కడ వున్న కిటీకిని నిందితులు తోలగించి బ్యాంక్ లోనికి చోబడిన ఈ ముఠా సభ్యులు ముందుగా బ్యాంక్ సెక్యూరిటీ అలారంతో పాటు, సిసి కెమెరాల వైర్లను నిందితులు కట్ చేసి ఇద్దరు నిందితులను తొలగించిన కిటీకి వద్ద కాపలగా వుంచి ప్రధాన నిందితుడితో సహ మరో నలుగురు నిందితులు బ్యాంక్ స్ట్రాంగ్ రూం తాళాలు పగులగొట్టి, స్ట్రాంగ్ రూంలో వున్న మూడు లాకర్లను ఈ ముఠా తమ వెంట తెచ్చుకున్న గ్యాస్ కట్టర్లను వినియోగించి లాకర్లను కట్ చేసి అందులోవున్న సూమారు 13కోట్ల 61లక్షల రూపాయల విలువ గల బంగారు అభరణాలను వారి వెంట తెచ్చుకున్న సంచుల్లో వేసుకోని వారి వెంట తెచ్చుకున్న గ్యాస్ సిలిండర్ ఇతర స్వామగ్రిని బ్యాంక్‌లో వదిలి వేయడంతో పాటు అక్కడి నుండి వెళ్ళే ముందుగా సిసి కెమెరాల సంబంధించిన డివిఆర్‌ను ఈ ముఠా ఎత్తికెళ్లారు. చోరీ అనంతరం నిందితులు వచ్చిన కారులో తిరిగి హైదరాబాద్ కిరాయి తీసుకున్న ఇంటికి చేరుకోని నిందితులు చోరీ సోత్తును ఏడు సమాన వాటాలు పంచుకున్నారు. నవంబర్ 19వ తేదిన నిందితులు మూడు బృందాలు వీడిపోయిన మహరాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌కు తిరిగి వెళ్ళిపోయారు. ఈ భారీ చోరీపై అప్రమత్తమైన వరంగల్ కమిషనరేట్ పోలీసులు వరంగల్ పోలీస్ కమిషనర్ అదేశాల మేరకు వెస్ట్‌జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్ నేతృత్వంలకో వర్ధన్నపేట ఏసిపి నర్సయ్య, సిసిఎస్ ఏసిపి భోజరాజు, నర్సంపేట ఏసిపి కిరణ్‌కుమార్‌ల అధ్వర్యంలో పదిపైగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకోని నిందితుల పట్టుకోవడ కోసం ఈ ప్రత్యేక పోలీస్ బృందాలు దేశంలో వివిధ ప్రాంతాల్లో నిఘా పెట్టి నిందితుల కదలికలపై ఎప్పటికప్పుడు సమచారాన్ని సేకరించి ముగ్గురు నిందితులను గుర్తించి వారిని అరెస్టు వారి నుండి చోరీ సోత్తున స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ భారీ చోరీని అతి స్వల్పకాలంలో చేధించడంతో పాటు చోరీ సోత్తును స్వాధీనం చేసుకోవడం ప్రతిభ కనబరిచిన వెస్ట్‌జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్, ఏసిపిలు నర్సయ్య, భోజరాజు, కిరణ్‌కుమార్, ఆత్మకూర్, రఘునాథ్‌పల్లి, సిసిఎస్, వర్ధన్నపేట, పాలకుర్తి, నర్మెట్ట, టాస్క్‌ఫోర్స్, పోలీస్ కంట్రోల్ రూంకు చెందిన ఇన్స్‌స్పెక్టర్లు సంతోష్, శ్రీనివాస రెడ్డి, బాలాజీ వరప్రసాద్, శివకుమార్, రఘుపతి రెడ్డి, శ్రీనివాస్‌రావు మహేందర్ రెడ్డి, అబ్బయ్య, పవన్‌కుమార్, విశ్వేశ్వర్, ఏఏఓ సల్మాన్‌పాషాతో పాటు ఎస్.ఐలు, ఇతర దర్యాప్తు పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

# కడప ప్రజలను అవమానించిన కేంద్రం

**● కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్ ప్రతిపాదన లేదనడం ఆందోళనకరం ● కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలి**

**ప్రొద్దుటూరు, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని ఉక్కు సాధన ఐక్యవేదిక కన్వీనర్ సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ విషయమై శుక్రవారం స్థానిక రాజీవ్ సర్కిల్లో ఉక్కు సాధన ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని రాష్ట్రం విభజన సందర్భంగా పొందుపరచడం జరిగిందని, అయితే బిజెపి మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం విడిపోయి 11 సంవత్సరాలు కావస్తున్న ఇంతవరకు స్టీల్ ప్లాంట్ గురించి పట్టించుకోక పోవడం బాధాకరమన్నారు. ఇటీవల పార్లమెంటులో ఉక్కు మినిస్టర్ మాట్లాడుతూ తమ దృష్టిలో కడప జిల్లా స్టీల్ ప్లాంట్ లేదనడం కడప జిల్లా ప్రజలను అవమానించడమే అన్నారు. కడప జిల్లాలోని ఎమ్మెల్యేలందరూ కడప జిల్లా స్టీల్ ప్లాంట్ గురించి మాట్లాడాలని అన్నారు. కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్ వస్తే కానీ ఆర్థిక పరిస్థితి మెరుగు పడదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కార్యదర్శి విజయ్ కుమార్ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఎస్ ముంతాజ్ బేగం రాములమ్మ గురమ్మ నీతమ్మ మున్సిపల్ యూనియన్ కార్యదర్శి సాల్మన్ అధ్యక్షులు చంటి కోశాధికారి రాఘవ సిపిఎం నాయకులు శేఖర్ శీను, లక్ష్మయ్య, ఆవాజ్ నాయకులు మహబూబ్ భాషా తదితరులు పాల్గొన్నారు.






## ఉప్పల్‌లో కేజీ ఒపిఎం డ్రగ్స్ పట్టివేత

**ఉప్పల్, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహేశ్వరం ఉప్పల్ పోలీసులు సంయుక్తంగా జరిపిన దాడుల్లో ఓ వ్యక్తిని అరెస్ట్ చేసి ఒక కేజీ ఓపిఎం డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం రాజస్థాన్ కి చెందిన బాదర్ రామ్ అలియాస్ బహదూర్ గుర్జర్(32) రాజస్థాన్ నుండి హైదరాబాద్ చేరుకొని 10 సంవత్సరాలుగా ఉంటూ వివిధ ప్రాంతాల్లో టైలర్ గా పనిచేస్తున్నాడు. ఈ మధ్య కాలంలో అధిక డబ్బు సంపాదించాలి అనే ఆశతో బాదర్ రామ్ రాజస్థాన్ నుండి లక్ష్మణ్ మాలిక్ అనే వ్యక్తి ద్వారా, ఓపిఎం డ్రగ్ ను తక్కువ ధరలకు కొని, అధిక ధరలకు విక్రయాలు జరిపేందుకు హైదరాబాద్ నగరానికి తీసుకొచ్చాడు. మహేశ్వరం ఎస్ ఓటి, ఉప్పల్ పోలీసులు సంయుక్తంగా నిఘా వేసి గణేష్ నగర్ లో బాదర్ రామ్ ని పట్టుకోగా, తన వద్ద కేజీ ఓపిఎం డ్రగ్ ని గుర్తించిన పోలీసులు సుమారు ఐదు లక్షల పది వేల రూపాయల విలువ గల కేజీ ఓపియం డ్రగ్, హెూండా యాక్టివా బైక్, ఒక సెల్ ఫోన్ స్వాదీనం. నిందితుడు బాదర్ రామ్ తో సహా కేజీ ఓపియం డ్రగ్, హెూండా యాక్టివా బైక్, ఒక సెల్ ఫోన్ స్వాదీనం చేసుకున్న పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

## రైతు సదస్సులో ప్రతి సమస్యకు పరిష్కారం

**తహసీల్దార్ షేక్ అప్రుఫున్నీసా బేగం**



**బెల్లంకొండ, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** రైతులు రైతు సదస్సుల కార్యక్రమాల్లో పాల్గొని తమ భూ సమస్యలను పరిష్కరించుకోవాలని తహసిల్దార్ షేక్ అష్రఫున్నిసా బేగం తెలిపారు. శుక్రవారం మండలంలోని నాగిరెడ్డిపాలెం గ్రామంలో రెవిన్యూ సదస్సును నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామంలో 8 మంది అర్జీలు సమర్పించారని వాటిని పరిశీలించి త్వరగాతిన పరిష్కారం చూపుతామన్నారు. వెన్న సీతారామిరెడ్డి మాట్లాడుతూ గత పాలకుల వల్ల భూ సమస్యలు పెరిగి రైతులు అవస్థలు పడుతున్నారని వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని మండల తెదేపా సీనియర్ నాయకులు వెన్నా సీతారామిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యల శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు సిబ్బంది రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాలకు కేంద్రం గుడ్ న్యూస్

**తెలంగాణలో కొత్తగా 7నవోదయ విద్యాలయాలు, ఏపీలో 8 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు ఆమోదం**



**న్యూఢిల్లీ, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** తెలుగు రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. తెలంగాణలో కొత్తగా 7 నవోదయ విద్యాలయాలు, ఏపీలో 8 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. తెలంగాణలోని జగిత్యాల, నిజామాబాద్, కొత్తగూడెం, మేడ్చల్, మహబూబ్‌నగర్, సంగారెడ్డి, సూర్యాపేట జిల్లాలకు నవోదయ విద్యాలయాలను కేటాయించింది. ఏపీలోని అనకాపల్లి, చిత్తూరులో వలసపల్లె, సత్యసాయిలో పాలసముద్రం, గుంటూరులో తాళ్లపల్లె, రొంపిచర్ల, నూజివీడు, నందిగామ, నంద్యాల జిల్లాలోని డోన్‌లో కేవీబీల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది.

## క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**దమ్మపేట, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** దమ్మపేట మండలం అంకంపాలెం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినిలు ఆటల కోసం ప్రత్యేకంగా స్థలం లేనందు వలన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ విషయం తెలుసుకొని ఆట స్థలం ఏర్పాటుకై ప్రత్యేక దృష్టి సారించి అదే గ్రామానికి చెందిన వగ్గెల జనార్ధన్ రావు సంప్రదించగా ఆయనకు పాఠశాల పక్కన ఉన్నటువంటి స్థలంలో కొంత భాగం విరాళంగా ఇచ్చారు. ఆ స్థలాన్ని విద్యార్థినిల కోసం వినియోగంలో తీసుకొచ్చి శుక్రవారం భద్రాచలం ఐటిడిఏ పిఓ బి రాహుల్, స్థలదాత వగ్గెల జనార్దన్ రావు తో కలసి క్రీడా స్థలాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం సమావేశం నిర్వహించి విద్యార్థులను ఉద్దేశించి ప్రముఖులు ప్రసంగించి స్థలదాత జనార్దన్ రావును ప్రత్యేకంగా అభినందించి ప్రభుత్వం తరఫున పాఠశాల యాజమాన్యం తరపున కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పాఠశాల విద్యార్థినులతో కలసి ఐటీడీఏ పీవో, ఎమ్మెల్యే జారే మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, దమ్మపేట మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి శ్రీనివాస్ గ్రామస్తులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్షణ ఉద్యోగుల నిరసన దీక్ష

**సిద్దిపేట, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమగ్ర శిక్షణ ఉద్యోగులను శాశ్వత ఉద్యోగులుగా క్రమబద్ధీకరిస్తామని చెప్పి ఇప్పుడు ఊసెత్తడం లేదని, తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్షణ ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు శుక్రవారం సిద్దిపేట జిల్లా సమగ్ర శిక్షణ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు జె.బాలకిషన్ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం దుద్దెడ పరిధిలోని జిల్లా కలెక్టర్ కాయలయం ముందు దర్న చౌక్ వద్ద మూడు రోజుల రిలే నిరసన దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా బాలకిషన్ మాట్లాడుతూ రాష్టంలోని అన్ని జిల్లా విద్య శాఖ ఆదినంలో కొనసాగుతున్న సమగ్ర శిక్షణ ఉపాధ్యాయులను క్రమబద్ధీకరిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడు మొహం చాటెయ్యడం సరికాదని అన్నారు. ఇచ్చిన మాటను నిలుపుకొని, సమగ్ర శిక్షణ ఉపాధ్యాయులను త్వరలో క్రమంబదికరించాలని అన్నారు. లేనియెడల మా ఉద్యమాని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు సురేందర్, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ద్యాగ నవీన్ కుమార్, మహిళా అధ్యక్షురాలు వరలక్ష్మి, కోశాధికారి కరుణాకర్, జిల్లా కమిటీ సభ్యులు ఊర్మిళ, భాగ్యలక్ష్మి శేఖర్, దయానంద్, రాజేష్ వెంకటరంగ రెడ్డి, వెంకట్ రెడ్డి రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



### మహిళలకు ఉపాధి కల్పించడమే

# ప్రభుత్వ లక్ష్యం

**ఇందిరా మహిళా శక్తి పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలి లిఎమ్మెల్యే పద్మావతి**




**కోదాడ, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** స్వయం సహాయక సంఘాలు ఇందిరా మహిళా శక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా అక్షర సమవాహన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్యాంటీన్ ను ఆమె ప్రారంభించారు. పట్టణంలో పేదరికాన్ని నిర్మూలించేందుకు ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం పేరుతో మహిళలు ఉపాధి పొందేందుకు రుణాలు అందిస్తుందన్నారు. ప్రభుత్వం అందించే రుణ సదుపాయంతో మహిళలు ఆర్థిక స్వలంబన సాధించాలన్నారు. మహిళా సంక్షేమంతోనే సమాజం మొత్తం సంక్షేమంగా ఉంటుందన్నారు. అక్షర సమ భావన సంఘం ఈ క్యాంటీన్ సమర్థవంతంగా నడిపి సంఘం సభ్యులు ఉపాధి పొందాలన్నారు. ఈ సందర్భంగా సంభావన సంఘం మహిళలు ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్ , టిపిసిసి డెలిగేటి సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, పిడి రేణుక, స్థానిక కౌన్సిలర్ షఫీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**జీతాలు పెంచాలంటూ ఆర్పీలు ఎమ్మెల్యే కు వినతి పత్రం**

గత ఆరు నెలల నుండి జీతాలు రావడం లేదని. వచ్చిన జీతాలు సరిపోవడం లేదని జీతాలు పెంచాలని ఎమ్మెల్యే పద్మావతీ కి దరఖాస్తులు అందజేశారు. ప్రభుత్వంతో మాట్లాడి జీతాలు ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్కే పర్వీన్ ధనలక్ష్మి చంద్రిక మాధవి ప్రమీల గిరిజలు పాల్గొన్నారు.

## ధాన్యం తడిసిందని చింతించకండి

**మద్దతు ధరతో చివరి గింజ వరకు కొంటాము**

**వికారాబాద్ జిల్లా కలెక్టర్, నారాయణ పేట జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ ప్రతిక్ జైన్**



**నారాయణపేట, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా కోస్గి మండలం చెన్నారం, గుండుమల్ మండలం కొమ్మూరు గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో గ్రామైక్య సంఘాల సభ్యులు ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాలను శుక్రవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్, నారాయణ పేట జిల్లా ఇన్ చార్జీ కలెక్టర్ ప్రతిక్ జైన్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చిన రైతులతో మాట్లాడారు. ఎంత పొలం ఉంది. ఎన్ని ఎకరాలు సాగు చేశారు. ఎన్ని బస్తాల ధాన్యం పండిందని అడిగారు. ఇటీవల కురిసిన అకాల వర్షానికి ఏమైనా ధాన్యం తడిసిందా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. తడిసినా ఏం ఆందోళన పడవద్దని, ఎండిన తర్వాత కేంద్రంలో విక్రయించి మద్దతు ధరతో కూడిన బోనస్ తీసుకోవాలని రైతులకు సూచించారు. చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని కలెక్టర్ భరోసా ఇచ్చారు.

## పార్క్ స్థలం కబ్జాపై హైడ్రాకు ఫిర్యాదు



**బాలాపూర్, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నందీహిల్స్ కాలనీ రోడ్ నంబర్ 8 లో పార్క్ స్థలం 2100 గజాలలో కొందరు స్థానిక బీఆర్ఎస్ నాయకుడు ఆరు వందల గజాలు కబ్జా చేశారని దానికి సంబంధించిన వివరాలు అందిస్తూ హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేసినట్లుగా కాంగ్రెస్ నాయకులు ఏడుదొడ్ల సురేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకుల చెర నుండి విముక్తి చేసి కాలనీ వాసులకు చెందే వరకు పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎరువ జైపాల్ రెడ్డి, సూదిని జైపాల్ రెడ్డి, ఇమిడిశెట్టి శ్రీనివాసులు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్ఆర్ఐటి కళాశాలలో విద్యార్థిని ఆత్మహత్య



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 6 (నిఘా న్యూస్):** కళాశాల హాస్టల్ గదిలో విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే వికారాబాద్ జిల్లా మైలారం కొత్త తాండాకు చెందిన బలరాం కు ఒక కుమారుడు,ఇద్దరు కుమార్తెలు పెద్ద కుమార్తె శ్రావణి(18) దుండిగల్ లోని ఎంఎల్ఆర్ఐటి కళాశాల మెయిన్ క్యాంపస్ లో మొదట సంవత్సరం ఇంజినీరింగ్ చదువుతూ కళాశాల హాస్టల్ లో ఉంటుంది,ఉదయం క్లాస్ కు వెళ్లాల్సి ఉండగా కడుపు నొప్పు ఉందంటూ తోటి విద్యార్థులకు చెప్పి గదిలో ఉంది, మధ్యాన్నం క్లాస్ నుండి వచ్చిన తోటి విద్యార్థినిలు రూమ్‌కు గడియ పెట్టి ఉండగా తలుపులు కొట్టగా తెరవక పోవడంతో అనుమానం వచ్చి కళాశాల యాజమాన్యానికి సమాచారం ఇచ్చారు,తలుపు తెరిచి చూడగా విద్యార్థినిని ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఉండడాన్ని యజమాన్యం దుండిగల్ పోలీస్ లకు సమాచారం ఇచ్చారు,సంఘటన స్థలానికి చేరుకున్న పోలీస్ లు మృతదేహాన్ని సూరారంలోని మాల్లారెడ్డి ఆసుపత్రికి తరలించారు. కడుపు నొప్పి భరించలేక ఆత్మహత్య చేసుకుంటున్నా అమ్మా నన్ను క్షమించు అని సూసైడ్ నోట్ లభించినట్లు తెలిపారు.కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కళాశాలకు చేరుకున్న కుటుంబ సభ్యులు యాజమాన్యం పొంతన లేని సమాధానం ఇవ్వటంతో కళాశాల ముందు ధర్నా చేశారు. తమ పాపా ఆత్మహత్య చేసుకునేంత పిరికిది కాదని ఆమెకు ఎటువంటి అనారోగ్య సమస్యలు లేవని, నిన్న ఫోన్లో మాట్లాడిందని కళాశాల నిర్లక్ష్యం వల్లే మా అమ్మాయి ఆత్మహత్య చెసు కున్నట్లు కుటుంబ సభ్యులు అన్నారు.కుటుంబ సభ్యుల ధర్నాతో కళాశాల ముందు ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది,దుండిగల్ పోలీస్‌లు కుటుంబ సభ్యులకు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com